ప్రజాశక్తి
శనివారం 12 జులై 2025
8 పేజీలు
విశాఖపట్నం అనకాపల్లి





గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రిపై కమిటీ ఏర్పాటుతో...

ఫలితం దిశగా పోర్టు ఉద్యోగుల పోరాటం!

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

వైజాగ్ పోర్టుకు చెందిన ఉద్యోగులు, రిటైర్డ్ పెన్షనర్లకు వైద్య సేవలు అందించేందుకు పోర్టు ఆసుపత్రిని పోర్టు అథారిటీయే తన సొంత నిధులను వెచ్చించి ఎందుకు అభివృద్ధి చేయకూడదు? అనే నిర్దిష్టమైన సూచన పోర్టు అథారిటీ చైర్మన్ ఎం.అంగముత్తును ఆలోచింపజేసిందా? అంటే ఇటీవల పోర్టు ఆసుపత్రి వ్యవహారంలో ఆయన కలుగజేసుకుని విపిటికి చెందిన చీఫ్ మెకానికల్ ఇంజినీర్ (సిఎంఇ) చైర్మన్‌గా ఆసుపత్రి వర్గాలతో ఒక కమిటీని నియమించడం చూస్తే ఔననే విషయం అర్థమవుతోంది. విశాఖ పోర్టు ట్రస్ట్ (విపిటి)కు చెందిన శాలిగ్రాంపురంలోని గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రిని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటుకు కట్టబెట్టాలన్న విధానంపై గత అక్టోబర్ 1వ తేదీ నుంచి యునైటెడ్ పోర్టు అండ్ డాక్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) పోరాడుతోంది. 10 నెలలుగా చేస్తున్న ఆందోళన ఫలితం దిశగా సాగుతోంది. 80 బెడ్స్ గల ఈ గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రిని 300 పడకలకు విస్తరించాలని అందుకోసం సుమారు రూ.260కోట్ల పెట్టుబడి పెట్టే వారికి పిపిపిలో టెండర్ కట్టబెట్టేందుకు సంబంధిత విభాగంలో జరిగిన ప్రయత్నాలకు తాత్కాలికంగా అడ్డుకట్టపడినట్టయింది. పోర్టు ఆసుపత్రి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా ఉద్యోగులు, పెన్షనర్ల వైద్య సేవల కోసం ఒక బహుమానంగా గతంలో ఇవ్వబడిన విషయం తెలిసిందే. కొంతమంది నిపుణులైన వైద్యులను నియమించి ఇప్పుడున్న పద్ధతుల్లోనే నిర్వహించాలని, ప్రత్యేక నిపుణులకు కాసింత పారితోషికం పెంచితే ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగానే పోర్టు ఆసుపత్రి తయారవుతుందన్న కార్మికులు, ఉద్యోగుల ఆవేదనకు అద్దం పట్టేలాగ కమిటీని పోర్టు అథారిటీ చైర్మన్ నియమించడం కేంద్ర ప్రభుత్వానికి సైతం సమాచారం (నివేదిక)ను పంపించాలనుకోవడం సానుకూలమైన అంశాలుగా కనిపిస్తున్నాయి.



పోర్టు ఆసుపత్రి వద్ద దీక్షా శిబిరంలో నిరసన తెలుపుతున్న కార్మికులు (ఫైల్ ఫొటో)

పోర్టు ఆసుపత్రికి సిఎస్‌ఆర్ నిధులు

ఏటా విశాఖ పోర్టు అథారిటీ సుమారు రూ.10 కోట్ల నుంచి రూ.12 కోట్ల మేర కార్పొరేట్ సామాజిక బాధ్యతగా (సిఎస్‌ఆర్) నిధులను వివిధ కార్యకలాపాలకు వెచ్చిస్తున్న తరుణంలో ఈ నిధులను పోర్టు ఆసుపత్రి అభివృద్ధికి కేటాయిస్తే పిపిపికి ఇవ్వాల్సిన పరిస్థితి ఉండదని చైర్మన్‌కు యునైటెడ్ పోర్టు అండ్ డాక్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఇటీవల చేసిన సూచన కూడా ఆచరణలో పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. నెలల తరబడి పోర్టు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు పోర్టు ఆసుపత్రిని కాపాడుకునేందుకు శాలిగ్రాంపురం ఆసుపత్రి

మిగతా 2లో..

ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహణపై సమీక్ష

విశాఖలో పర్యటించిన ఎపి లెజిస్లేచర్ కమిటీ



సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ చైర్మన్ కూన రవికుమార్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహణ, వాటి కార్యకలాపాలు, పనితీరు, అకౌంట్ల ఆడిటింగ్‌పై పరిశీలనకు ఉభయ సభల సభ్యులతో ఏర్పాటైన లెజిస్లేచర్ కమిటీ విశాఖ జిల్లా పర్యటనను శుక్రవారం ప్రారంభించింది. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న ఈ కమిటీ శుక్రవారం ఉదయం విశాఖ చేరుకొని కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశమైంది. చైర్మన్ కూన రవికుమార్‌తో పాటు కమిటీలో సభ్యులుగా వున్న శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ ఐజాక్ బాషా, ఎమ్మెల్యేలు నడికుదిటి ఈశ్వరరావు, ఆర్‌విఎస్‌కెకె.రంగారావు (బేబీ నాయన), గిడ్డి సత్యనారాయణ తదితరులు సమావేశంలో పాల్గొని పలు ప్రభుత్వ సంస్థల పనితీరుపై అధికారులతో చర్చించి ఆయా సంస్థల నిర్వహణకు సంబంధించి వార్షిక నివేదికలు, అకౌంట్ల ఆడిట్, పనితీరుకు సంబంధించిన పలు అంశాలను తెలుసుకున్నారు. విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ ఆధ్వర్యాన జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, విఎంఆర్‌డిఎ జాయింట్ కమిషనర్ రమేష్, పర్యాటక సంస్థ డివిజనల్ మేనేజర్ జగదీష్, జిల్లా పర్యాటక అధికారి మాధవి, ఎపిఐఐసి అధికారులు తమ సంస్థల పనితీరు, కార్యకలాపాలపై కమిటీకి వివరించారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును మదింపుచేసి వాటి అకౌంట్ల నిర్వహణ, ఆర్థిక నిర్వహణపై నివేదికలను పరిశీలించి, వాటి నిర్వహణను మెరుగుపరిచేందుకు ప్రభుత్వానికి తమ కమిటీ సూచనలు చేస్తుందని చైర్మన్ కూన రవికుమార్ చెప్పారు. అన్ని ప్రభుత్వ సంస్థలు తమ కార్యక్రమాలపై, అకౌంట్ల నిర్వహణ, ఆడిట్ పై పూర్తిస్థాయి సమాచారంతో కూడిన నివేదికలు అందజేసినపుడే ప్రభుత్వానికి సరైన నివేదికలు అందించగలమని చెప్పారు. రాష్ట్ర పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ పదహారేళ్ల తర్వాత ఈ సమావేశం తొలిసారిగా నిర్వహిస్తోందని రవికుమార్ పేర్కొన్నారు.

విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కార్యక్రమాలు, చేపట్టిన ప్రాజెక్టులపై జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ వివరించారు. విఎంఆర్‌డిఎ కమిషనర్ తరపున జాయింట్ కమిషనర్ రమేష్ సంస్థ కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా విశాఖ నగరాభివృద్ధి సంస్థ ద్వారా న్యాయ వివాదాల సత్వర పరిష్కారానికి చేసిన ఏర్పాట్లపై కమిటీ ఆరా తీసింది. ప్రజలకు

మిగతా 2లో..

అదానీ స్మార్ట్ మీటర్లను అడ్డుకోండి

వార్త 4లో..

సిపిఎం, ప్రజా సంఘాల నేతలపై అక్రమ కేసు కొట్టివేత

వార్త 5లో..

పేదరికం తొలగించడమే పి4 లక్ష్యం

మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి

వార్త 8లో..



శిబిరంలో నిద్రిస్తున్న నిర్వాసితులు

నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం

వార్తలు మెయిన్‌లో..

ఐఎఫ్ఆర్ కాన్‌క్లేవ్ వేడుకలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : నేవల్ కమాండ్ ఆధ్వర్యాన ఫిబ్రవరి 2026లో జరగనున్న ఐఎఫ్ఆర్, మిలాన్, అయాన్స్ కాన్‌క్లేవ్ ఆఫ్ చీఫ్స్ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు శుక్రవారం కలెక్టరేట్‌లో నేవీ, ఎయిర్ పోర్టు, పోర్టు అథారిటీ, కస్టమ్స్, రెవెన్యూ, విఎంఆర్‌డిఎ, జివిఎంసి, పోలీసు, పర్యాటక శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా విభాగాలు చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలన్నారు. కమోడో ఎబి మాథ్యూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు.



మొదటి పేజీ తరువాయి..

ఫలితం దిశగా పోర్టు ఉద్యోగుల పోరాటం!

ఎదుట నిరాహారదీక్షల శిబిరాన్ని కొనసాగిస్తున్న తరుణంలో పిపిపిలో ఈ ఆసుపత్రిని టేకోవర్ చేసుకునేందుకు కార్పొరేట్‌లు ముందుకు రాని పరిస్థితి కూడా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రెండు మూడు దఫాలు పిలిచిన టెండర్లకు ఇక్కడ నిరంతరాయంగా జరుగుతోన్న ఆందోళనతో ఆపరేటర్లు ఎవ్వరూ ముందుకు రాలేదు. ఒకవేళ ఒకరిద్దరు ఆపరేటర్లు వచ్చినా సరే పోర్టు ఆసుపత్రి ప్రాంగణం, దాని చుట్టూ గల రూ.వందలకోట్ల విలువైన స్థలాలను కొట్టేసేందుకు కావడంతో ఉద్యోగులు దీన్ని సహించే స్థితిలో లేరన్నది స్పష్టం. ఏదిఏమైనా పిపిపి వ్యవహారానికి నెలల తరబడి నిరసన సెగ తగలడంతో చెక్ పడినట్లయింది. ఇప్పటికే పోర్టు డాక్ ఎంప్లాయీస్ యూనియన్ నేతలు ఇచ్చిన వినతిపత్రంతో మేనేజ్‌మెంట్ అపాయింట్ చేసిన కమిటీ ఆ నివేదిక వస్తే ఢిల్లీ పెద్దలకు పోర్టు ఛైర్మన్ పంపనున్నారు. ఆ తర్వాత పోర్టు ఆసుపత్రి భవిష్యత్తు తేలనుంది.

ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహణపై సమీక్ష

త్వరగా సేవలు అందించేందుకు వీలుగా ప్రత్యేక జ్యుడిషియల్ ప్యానెల్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని కమిటీ ఛైర్మన్ సూచించారు.

ఏపి పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా పారిశ్రామిక వేత్తలకు కేటాయించిన భూములు, వాటిని ఏ మేరకు సద్వినియోగం చేసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారనే అంశంపై కమిటీ సభ్యులు చర్చించారు. ఆయా భూములను పారిశ్రామిక వినియోగానికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగించినపుడు ఏ రకమైన చర్యలు చేపట్టారనే అంశంపై కూడా కమిటీ సభ్యులు ఆరా తీశారు. ఆయా పారిశ్రామిక వాడల్లో పరిశ్రమల ఏర్పాటుకు నిబంధనల మేరకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. శ్రీకాకుళం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కార్యకలాపాలపై అక్కడి మునిసిపల్ కమిషనర్ ప్రసాదరావు వివరించారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులు, వాటి నిర్వహణపై పర్యాటక అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ జివిబి.జగదీష్ వివరించారు. ఈ సమావేశంలో ఏపి లెజిస్లేచర్ కమిటీ సంయుక్త కార్యదర్శి పివి.సుబ్బారెడ్డి, జివిఎంసి అదనపు కమిషనర్ ఎస్ఎస్.వర్మ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సింహాచలం, మెడ్ టెక్ జోన్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల పర్యాటక అధికారులు నారాయణరావు, కుమారస్వామి, మాధవీలత, విఎంఆర్‌డిఎ ఎస్టేట్ ఆఫీసర్ బి.దయానిధి తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా జగదాంబ జోన్ మహాసభ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఐద్వా జగదాంబ జోన్ మహాసభ శుక్రవారం 35 వార్డులో జరిగింది. ఐద్వా జోన్ కార్యదర్శి కె.వరలక్ష్మి మూడేళ్ల నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం ఎన్నికలు జరిగాయి. జోన్ అధ్యక్షులుగా పైడిరాజు, ప్రధాన కార్యదర్శిగా కె.వరలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహిళలపై అత్యాచారాలు, విద్యుత్ ఛార్జీల భారాలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాడవలసిన బాధ్యత మనందరిపైనా ఉందని నివేదికలో పేర్కొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికుల బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీ చేస్తున్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకత్వంలో ఇంజినీరింగ్ కార్మికులు శుక్రవారం జివిఎంసి గాంధీ విగ్రహం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుత ధరల ప్రకారం ఒక కుటుంబం బతకడానికి కనీసం రూ.26 వేలు ఖర్చు అవుతుందని, కేవలం రూ.13 వేలతో పట్టణాలలో ఎలా బతకగలమని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రాష్ట్రవ్యాప్తంగా శనివారం నుంచి సమ్మె చేస్తున్న సందర్భంగా శుక్రవారం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ, కనీస వేతన చట్టం ప్రకారం ప్రతి ఐదేళ్లకోసారి అప్పటి ధరల ప్రకారం డిఎతో కూడిన వేతనాలు నిర్ణయించాలని చెప్పారు. కేవలం రూ.13 వేలతో సంసారాలు గడపడం కష్టమన్నారు. పారిశుధ్య, యుజిడి కార్మికులకు చెల్లిస్తున్న ప్రకారం జిఒ 36 ప్రకారం ఇంజినీరింగ్ అన్ స్కిల్డ్ కార్మికులకు రూ.21వేలు, సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.24,500 చెల్లించాలని, ఎటువంటి షరతులు లేకుండా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్డ్, చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఆప్కాస్‌లో ఉపాధి కల్పించాలని, అందుకు అడ్డుగా ఉన్న రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను రద్దు చేయాలని, ఆప్కాస్‌లో ఉన్న లోపాలు సరిచేయాలని, జిఒ 25 ప్రకారం సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ బైక్ ర్యాలీలో జివిఎంసి వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఉపాధ్యక్షుడు గండి రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కనకరాజు, జాయింట్ సెక్రటరీ మహేష్, కోశాధికారి కె.వెంకట్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ రాజు, జాయింట్ సెక్రటరీ గండి రమణ, వైస్ ప్రెసిడెంట్ మహేష్, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.నూకరాజు, ఉరుకూటి రాజు నగరంలోని అన్ని బ్లాకులలో ప్రచారం చేస్తూ సమ్మె ప్రాధాన్యతను వివరించారు.

'బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ'ని విజయవంతం చేద్దాం

బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ: 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని శాసనమండలి సభ్యులు బొత్స సత్యనారాయణ అన్నారు. మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మెల్లి అప్పారావు ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15 నియోజకవర్గాల వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు ఒకే వేదికపై కలుసుకోవడం ఆనందదాయకమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా, ఒక్క హామీ కూడా అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితంలో హామీలను నెరవేర్చిన సందర్భం లేదని విమర్శించారు. ఉచితబస్సు సౌకర్యాన్ని జిల్లాలకే పరిమితం చేయడం న్యాయమా అని నిలదీశారు. గతంలో రుణమాఫీపై చేసిన మోసం మాదిరిగానే, ఇప్పుడు తెచ్చిన అప్పులు ఎలా వినియోగిస్తున్నారో ప్రజలకు తెలియడం లేదన్నారు. అనంతరం కెకె.రాజు మాట్లాడుతూ, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో కుల, మత, పార్టీ లాంటి భేదాలు లేకుండా అర్హులకు సంక్షేమ పథకాలు అందినట్లుగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయకుండా, వైసిపి నాయకులపై తప్పుడు కేసులు పెట్టి కుట్ర రాజకీయాలు చేస్తుండటం దుర్మార్గమన్నారు. సమావేశంలో శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, రవిరెడ్డి, పెర్ల విజయ్‌చంద్ర, మహంతి, గొలగాని శ్రీనివాస్, మార్కండేయులు, తదితరులు పాల్గొన్నారు.



పూర్ణిమను అభినందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి

వైసిపి రాష్ట్ర మున్సిపల్ విభాగ సెక్రటరీగా పూర్ణిమ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : వైసిపి రాష్ట్ర మున్సిపల్ విభాగం సెక్రటరీగా 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జగన్మోహన్‌రెడ్డి అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీకి పూర్వవైభం తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ పెద్దలు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, జిల్లా అధ్యక్షులు కె.కె రాజు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

స్విగ్గీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : స్విగ్గి రైడర్లను అక్రమంగా తొలగించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా గిగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బి.జగన్ డిమాండ్‌చేశారు. విశాఖపట్నం జిల్లాలో గత 7 ఏళ్లుగా స్విగ్గిలో పనిచేస్తున్న సుమారు 3 వేల మంది గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, స్థిర ఆదాయం, సామాజిక భద్రత లేకుండా నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారని, పెరుగుతున్న ఇంధన ధరలు, జీవన ఖర్చులు కారణంగా వారు తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలను అధికారులకు విన్నవించేందుకు స్విగ్గీ సిఇఒకు శుక్రవారం వినతి ఇవ్వబోగా స్వీకరించకుండా నిర్లక్ష్యం చేయడంతో ఆఫీసు ముందు సిఐటియు నాయకత్వంలో ఆందోళన చేశారు. నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, నోటీసు ఇవ్వకుండా తొలగించడం తగదని, వాదన కోసం అవకాశం ఇవ్వాలని కోరారు. మినిమం గ్యారెంటీ వేతనం అమలు చేయాలన్నారు. పీక్ టైం కంపల్సరీ విధానం తగ్గించాలని, ఇన్సెంటివ్ విధానం పారదర్శకంగా అమలు చేయాలని, రేట్లలో సమానత ఉండాలని, కొత్త, పాత వర్కర్లకు ఒక్కటే రేట్లు ఉండాలని, బేస్ ఫెయిర్ రూ.30కి పెంచాలని, కిలోమీటరుకు సాధారణ సమయంలో రూ.10, పీక్ టైమ్‌లో రూ.12 ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎల్‌జి.నాయుడు, అజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, MOGILI DRAKSHAYANI W/o KONGITHALA PAVAN KUMAR RAJU Previously called Kongithala Drakshayani, Resident of Madhurawada, Visakhapatnam , Andhra Pradesh, Now changed my name from KONGITHALA DRAKSHAYANI to MOGILI DRAKSHAYANI Hence forth I will be called as MOGILI DRAKSHAYANI for all purpose.

THE DISTRICT CO-OPERATIVE CENTRAL BANK Ltd., VIZIANAGARAM-535 002
Phone No. 08922 224615
DCCB VZM

Invites Applications for Internal Audit

The District Co-operative Central Bank Ltd., Vizianagaram invites applications from eligible Firms / Chartered Accountants for conduction of Internal Audit of 24 Bank Branches and Head Office for the Financial Year 2025-26. Interested Qualified Chartered Accountants / Firms may download the details from our official website @ www.dccbvizianagaram.com

Dated: 11.07.2025
Place: Vizianagaram

Sd/- Ch. Umamaheswara Rao
Chief Executive Officer

BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-II AT VISAKHAPATNAM
E.A.No. 53/2024 in C.C.434/2022

Between:
Smt Pakki Grace Ananda Vani ..Decree Holder/Complainant
And:
1 M/s Samskruthi Infra Projects Represented by its Authorized Signatory V. Srinivasa Raju
2 V.Srinivasa Raju, Authorized Signatory
..Judgment Debtors/Opp; parties

NOTICE

To:
1 M/s Samskruthi Infra Projects Represented by its Authorized Signatory V.Srinivasa Raju, D.No 50-17-36/36, Rajendra Nagar, Opposite Dwaraka Nagar Reliance Petrol Bunk, Near Prism Degree College, Visakhapatnam-16
2 V.Srinivasa Raju, Authorized Signatory, M/s Samskruthi Infra Projects, D.No 0-17-36/36, Rajendra Nagar, Opposite Dwaraka Nagar Reliance Petrol Bunk, Near Prism Degree College, Visakhapatnam-16

Please take notice that the above E.A. 53/2024 filed against you for realization of the amount awarded in the above C.C. 434/2022 stands posted to 29-07-2025 for your appearance. If you have any objections you may attend either personally or through an Advocate before the above said Commission at **10.30 A.M. on 29-07-2025** failing which the matter will be decided exparte in your absence.

(By order of the Court)
MALLA TULASIRAM
Advocate
Pendurthi
Visakhapatnam
Cell: 93484 22444

Visakhapatnam,
Date: 08-07-2025

మహారాజశ్రీ విశాఖపట్నం ఫ్యామిలీ జడ్జి కమ్ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
F.C.O.P. 880/2024

బిట్వీన్
కిల్లంపల్లి (మండ) లక్ష్మి ...పిటీషనర్
అండ్
కిల్లంపల్లి శ్రీనివాసరావు ...రెస్పాండెంటు

నోటీసు

టు
రెస్పాండెంట్:
శ్రీ కిల్లంపల్లి శ్రీనివాసరావు, S/o. లేటు సూర్యనారాయణ, హిందు, వయస్సు: 60 సం॥లు, నివాసం: డోర్ నెం. 49-53-9/5/17, భవాని అపార్ట్‌మెంట్స్-3 బాలయ్యశాస్త్రి లే-అవుట్, 4వ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, విశాఖపట్నం.

పైనెంబరు పిటీషన్‌లో పైతెలిపిన పిటీషనర్ గారు మీపై విడాకుల కొరకు పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ నందు కోర్టు ద్వారా పంపిన నోటీసులు మీరు అందుకొనని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీచేసియున్నారు. కావున పైపిటీషన్ లో మీ హాజరు కొరకు **తేది. 30-07-2025** న వాయిదా అయివున్నది. ఆ దినమున మీరు ఉ॥గం॥10.30ని॥లకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గాని పైతెలిపిన శ్రీ కోర్టులో హాజరై మీఆక్షేపణలను తెలియజేసుకొనవలెను. లేనియెడల పైపిటీషన్‌లో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవనిభావించి శ్రీకోర్టువారు మీపరోక్షమందు తీర్మానించెదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

G.A.V.S.S. KUMAR & ROMALA SYAM KUMAR, Advocates
Visakhapatnam. Cell: 89197 87952

మహారాజశ్రీ అనకాపల్లి 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 194/2024.

బిట్వీన్:
మధుపాడ పద్మావతి ... వాది
అండ్:
మధుపాడ రామునాయుడు వగైరాలు ... ప్రతివాదులు

1,2,4,5, ప్రతివాదులకు దావాసమను

D-1: మధుపాడ రామునాయుడు తండ్రి లేటు బంగయ్య, 65 సం॥లు కలసి, సా॥ డో.నెం.19-55/4/2/3, చందన్‌నగర్ కొత్తపాలెం, తుంపాలవీధి. గోపాలపట్నం. విశాఖపట్నం.
D-2: మధుపాడ సతీష్, తండ్రి రామునాయుడు. 37 సం॥, సాకిన, డో.నెం. 19-55/4/2/3. చందన్‌నగర్. కొత్తపాలెం, తుంపాల వీధి, గోపాలపట్నం. విశాఖపట్నం.
D-4: మంత్రి ఆదిలక్ష్మి, భర్త రమణ 35 సం॥లు, సా॥ C/o మధుపాడ రామునాయుడు, డో.నెం. 19-55/4/2/3, చందన్‌నగర్. కొత్తపాలెం, తుంపాల వీధి, గోపాలపట్నం. విశాఖపట్నం
D-5: మంత్రి రమణ.తండ్రి లేటు అప్పారావు. 42 సం॥లు, ఆటో డ్రైవర్, నివాసం, C/o మధుపాడ రామునాయుడు, డో.నెం.19-55/4/2/3. చందన్ నగర్, కొత్తపాలెం, తుంపాల వీధి, గోపాలపట్నం. విశాఖపట్నం.

పై నెంబర్ దావాలో శ్రీ కోర్టు వారు పంపించిన సమన్లు మీరు అందుకోనందున పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **తే 25-7-2025ది** వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు **ఉదయం 10:30 నిమిషములకు** మీరు స్వయంగా గాని లేక మీ తరఫున లాయర్ గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై దావా తీర్మానించబడును.

ఎం.వెంకటరావు
అడ్వకేట్, అనకాపల్లి.
సెల్: 92472 47256

మహారాజశ్రీ అనకాపల్లి 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA206/2024 IN OS 194/2024

బిట్వీన్:
మధుపాడ పద్మావతి ... పిటిషనర్
అండ్:
మధుపాడ రామునాయుడు వగైరాలు ... రెస్పాండెంట్స్

1,2,4,5, రెస్పాండెంట్లకు IA నోటీస్

R-1: మధుపాడ రామునాయుడు తండ్రి లేటు బంగయ్య, 65 సం॥లు కలసి, సా॥ డో.నెం.19-55/4/2/3, చందన్‌నగర్ కొత్తపాలెం, తుంపాలవీధి. గోపాలపట్నం. విశాఖపట్నం.
R-2: మధుపాడ సతీష్, తండ్రి రామునాయుడు. 37 సం॥, సాకిన, డో.నెం. 19-55/4/2/3. చందన్‌నగర్. కొత్తపాలెం, తుంపాల వీధి, గోపాలపట్నం. విశాఖపట్నం.
R-4: మంత్రి ఆదిలక్ష్మి, భర్త రమణ 35 సం॥లు, సా॥ C/o మధుపాడ రామునాయుడు, డో.నెం. 19-55/4/2/3, చందన్‌నగర్. కొత్తపాలెం, తుంపాల వీధి, గోపాలపట్నం. విశాఖపట్నం
R-5: మంత్రి రమణ.తండ్రి లేటు అప్పారావు. 42 సం॥లు, ఆటో డ్రైవర్, నివాసం, C/o మధుపాడ రామునాయుడు, డో.నెం.19-55/4/2/3. చందన్ నగర్, కొత్తపాలెం, తుంపాల వీధి, గోపాలపట్నం. విశాఖపట్నం.

పై నెంబర్ IAలో శ్రీ కోర్టు వారు పంపించిన నోటీసులు మీరు అందుకోనందున పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **తే:25-7-2025ది** వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు **ఉదయం 10:30 నిమిషములకు** మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయర్ గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు IA తీర్మానించబడును.

ఎం.వెంకటరావు
అడ్వకేట్, అనకాపల్లి.
సెల్: 92472 47256

ఉద్యోగార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-సీతమ్మధార : ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో శుక్రవారం ఉద్యోగార్థులకు క్విజ్ పోటీ నిర్వహించారు. వర్త మాన అంశాలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, చరిత్ర, రాజ్యాంగం, భారత ఆర్థిక వ్యవస్థ, భూగోళ విజ్ఞానం మొదలైన విషయాలపై జరిగిన క్విజ్ లో 50 మంది ఆరు బృందాలుగా పాల్గొన్నారు. క్విజ్ మాస్టర్‌గా పాలక వర్గం సహ కార్యదర్శి డాక్టర్ సూర్యారావు వ్యవహరించి, విజేతలకు బహుమతులు అందజేశారు గ్రంథపాలకురాలు దుర్గారాణి, రామలక్ష్మి ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి.

దళితులపై దాడులను అరికట్టండి

ప్రజాశక్తి- సీతమ్మధార : తెనాలిలో దళిత యువకులను నడిరోడ్డు మీద చితక్కొట్టిన పోలీసులపైనా, మల్లంలో దళిత వాడను సాంఘిక బహిష్కరణ చేసిన దోషులపై కేసు నమోదు చేయాలని, దళితులపై జరుగుతున్న దాడులపై రాష్ట్ర స్థాయిలో సమీక్ష జరిపి నివారణ చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి విస్తృత దళిత సంఘాల ఐక్య వేదిక (విదసం) వినతి పత్రం అందజేసింది. విశాఖ పర్యటనకు వచ్చిన మంత్రి డోలాను ప్రభుత్వ అతిథి గృహంలో విదసం ప్రతినిధులు కలిసి విన్నవించారు. రాష్ట్రస్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి అట్రాసిటీ కేసులపై సమీక్ష నిర్వహించి దోషులపై చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరినట్లు బూసి వెంకటరావు తెలిపారు. రామ్‌దేవ్ బాబాకు భూములు ఇవ్వొద్దు అని, విశాఖ భూములపై సిట్ నివేదిక బయట పెట్టాలని మంత్రిని కోరామన్నారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో విదసం కో కన్వీనర్ జాజి ఓంకార్, గుడివాడ ప్రసాద్, రవిశేఖర పాల్గొన్నారు

ఎస్ఐగా నాయుడు

ప్రజాశక్తి -మధురవాడ : పిఎం పాలెం పోలీస్‌స్టేషన్ శాంతి భద్రతల విభాగం ఎస్ఐగా బిఆర్ నాయుడు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా కశింకోట పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐగా విధులు నిర్వహించిన బిఆర్ నాయుడు ఉద్యోగోన్నతిపై ఎస్ఐగా పిఎం.పాలెం పిఎస్‌లో నియమించగా, విధుల్లో చేరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

పాఠశాలలకు జిమ్ పరికరాలు

ప్రజాశక్తి- సీతమ్మధార : 26వ వార్డు ఎన్‌జిఓస్ కాలనీలోని జివిఎంసి హైస్కూల్, అక్కయ్యపాలెం పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్, సురభి జిమ్ పరికరాలను శుక్రవారం అందజేసింది. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముక్కా కిషోర్ అభ్యర్థన మేరకు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ టి.సత్యశ్రీ, లక్ష్మీదేవి, కార్యదర్శి ఎం.హర్ష, కోశాధికారి ఎంవివి. అశోక్, చైర్‌పర్సన్ ఆఫ్ ఉమెన్ పిల్లి రమణి వీటిని అందజేశారు. హెచ్‌ఎం జయంతి రాధాకుమారి పాఠశాల చైర్మన్ వంగల అప్పలరాజు, పిఇటి రత్నం, జ్యోతి పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసుల సత్వర పరిష్కారం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు, భీమిలి న్యాయమూర్తి స్వాతి భవానీ

ప్రజాశక్తి- విశాఖ లీగల్ :సామరస్య పూర్వక వాతావరణంలో మధ్యవర్తిత్వంతో కేసులు రాజీ చేసుకుంటే మంచిదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు హితవు పలికారు. శుక్రవారం న్యాయవాదుల సమావేశ మందిరంలో న్యాయవాదులు న్యాయమూర్తులనుద్దేశించి మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారానికి మధ్యవర్తిత్వంతో పాటు సామరస్య పూర్వక వాతావరణంలో కేసులు రాజీ చేసుకోవాలన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు రాజీ ప్రయోజనాలను ప్రజలకు వివరించడానికి 90 రోజుల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో ఈనెల 10 నుంచి 16 వరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు న్యాయ సేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఆర్ సన్యాసినాయుడు, . న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎంకె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎల్ పి నాయుడు పాల్గొన్నారు.

భీమునిపట్నం : మధ్యవర్తిత్వం ద్వారా కేసులు సత్వరం పరిష్కారమౌతాయని స్థానిక ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి స్వాతి భవానీ అన్నారు. శుక్రవారం కోర్టు ఆవరణలో కక్షిదారులతో అవగాహన సదస్సులో మాట్లాడుతూ, అమెరికా, ఫ్రాన్స్ తదితర దేశాల్లో మధ్య వర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారంతో కక్షిదారులుఉపశమనం పొందుతున్నారని, దేశంలో ముంబై, చెన్నై , ఢిల్లీలో మధ్యవర్తిత్వ వేదికలు మంచి ఫలితాలనిస్తున్నాయన్నారు. ఈవిధానంలో కేసులను పరిష్కరించుకోవడం ఉభయులకు మేలు కలుగుతుందన్నారు. ° న్యాయవాదులు, కక్షిదారులు, మధ్యవర్తిత్వ సభ్యులు ఎస్ వాయునందన, ఎన్ .సూరిబాబు, జి ప్రశాంతి, డి కనక మహాలక్ష్మి, పి బాలభాస్కర్, బి ఈశ్వరరావు పాల్గొన్నారు



భీమిలిలో మాట్లాడుతున్న న్యాయమూర్తి స్వాతి భవానీ

స్తంభించిన ట్రాఫిక్‌తో ఇక్కట్లు

ప్రజాశక్తి-ఆనందపురం: మండలంలోని కుసులవాడ గ్రామంలో శ్మశానవాటిక సమీపంలో శుక్రవారం ఉదయం ఆర్‌టిసి బస్సు (222ఆర్/ఎస్) చక్రాలు రోడ్డుపక్కనే ఉన్న నీటికుండీలో దిగి, ముందకు కదలక పోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో కుసులవాడ, ఏనుగులపాలెం, గొట్టుపల్లి, ఆనందపురం తదితర గ్రామాలకు చెందిన వివిధ కళాశాలల విద్యార్థులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. అధికారులు జెసిబితో బస్సును బయటకు తీసేందుకు దాదాపు మూడు గంటల సమయంలో పట్టడంతో ఈలోగా న్యూలైఫ్ ఇంగ్లీష్ మీడియం, భారతీ విద్యానికేతన్, తిరుమల, బాసర, వివేకానంద జూనియర్ కళాశాల, విజ్ఞానవిహార తదితర పాఠశాలలకు చెందిన వాహనాలు వెళ్లే వీలులేక వారంతా నడుచుకుంటే వెళ్లాల్సి వచ్చింది. రోడ్డు పక్కనే నిర్లక్ష్యంగా నీటి కుండీలు ఏర్పాటు చేయడం, ముళ్లపొదలు కప్పేయడం వల్ల ఈ ఘటన చోటుచేసుకుందని స్థానికులు అంటున్నారు. తక్షణం నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

విద్యార్థులకు గుర్తింపు కార్డులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని తాటితూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 65మంది విద్యార్థులకు అక్కడినలుగురు ఉపాధ్యాయులు తమ సొంత నిధులు రూ.నాలుగు వేలతో తయారు చేయించిన గుర్తింపు కార్డులను శుక్రవారం పంపిణీ చేశారు.

కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఇందుమతి, ఉపాధ్యాయులు కె సన్యాసి నాయుడు, ఇ ప్రతాప్‌కుమార్, టి పోతురాజు పాల్గొన్నారు

ఇళ్ల పట్టాల మంజూరుకు వినతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి రెండో వార్డు సబ్బివీధిలో 20 ఏళ్లుగా ప్రభుత్వ స్థలంలో నివసిస్తున్న తమకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపి ఎం ఆధ్వర్యంలో నివాసితులు శుక్రవారం తహశీల్దార్ పైలా రామారావుకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ స్థలాలను క్రమబద్ధీకరిస్తామని కూటమి ప్రభుత్వం ఇటీవల జిఒ 30 జారీ చేసిందని, దానికి అనుగుణంగా ఇళ్ల పట్టాలు ఇవ్వాలని పార్టీ జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి కోరారు. కార్యక్రమంలో స్థానికులు స్వాతి, కుమారి, సుగుణ పాల్గొన్నారు .

మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి -మధురవాడ: జివిఎంసి ఏడో వార్డులో మాస్టర్ ప్లాన్ కింద చేపట్టబోయే అభివృద్ధి పనులను కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ శుక్రవారం పరిశీలించారు. వార్డు పరిధిలోని మిధిలాపురి వుడా కాలనీ నుంచి ఇండియన్ బుల్స్ వరకు 60 అడుగుల రహదారి, మొగదారమ్మ గూడు నుంచి ఆర్‌టిసి కాలనీ, మానం ఆంజనేయులు కాలనీ నుంచి 60 అడుగుల రహదారితో పాటు నగరంపాలెం చెరువు వద్ద వాకింగ్ ట్రాక్, ఎన్‌జిఓ కాలనీలో పార్క్ అభివృద్ధి పనులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య కార్యదర్శి పిళ్లా వెంకటరావు, జనసేన వార్డు అధ్యక్షులు నాగోతి నరసింహ నాయుడు, టిడిపి నాయకులు కానూరి అచ్యుత్ రావు, నాగోతి సూర్యప్రకాష్, పిళ్లా రాము, శివాజి, ఇఇ శాంతిరాజు, ఎఇఇ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) యలమంచిలి
E.A.No. 62 / 2022 E.P.No. 12 / 2022 in O.S.No. 41 / 2017

Between:
గంటా పెంటయ్య . . . Petitioner/DHR
And:
కంకిపాటి వెంకటరమణ (died) and Others . . . Respondents/JDRS

టు:
R-4: కంకిపాటి సూర్యకాంతం, భర్త (లేటు) వెంకటరమణ, 65 సం॥లు, గృహిణి, డో.నెం. 2-86, ముసాహెబ్‌పేట గ్రామం, పాయకరావుపేట మండలం, అనకాపల్లి జిల్లా.
R-5: వంగలపూడి లోవమ్మ, భర్త సత్తిబాబు, 45 సం॥లు, గృహిణి, సూరవరం గ్రామం తుని మండలం, కాకినాడ జిల్లా.
R-6: వాసం వరలక్ష్మి, భర్త గణేష్, 35 సం॥లు గృహిణి, కాకరాపల్లి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.

నోటీసు

పైనెంబరు E.A.లో 4 నుండి 6 ప్రొపోర్టు రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీకు చేరనందున ఈ పేపరు ప్రకటన ద్వారా విషయం తెలుసుకుని **తే:30-07-2025ది బుధవారం ఉదయం గం. 10-30 ని॥లకు** పైకోర్టుకు మీరు స్వయంగా లేక మీ లాయరుగారి ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరని లేని పక్షంలో సదరు పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును ఇందుమూలంగా తెలియజేయడమైనది.

J.V.B.S.R. శాస్త్రి
యలమంచిలి అడ్వకేట్, యలమంచిలి
తే:11-07-2025 సెల్: 9848835323

మహారాజశ్రీ యలమంచిలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) యలమంచిలి
I.A.No. 49 / 2024 I.A.No. 50 / 2024 in HMOP 71/2022

Between:
ఉద్దండం అరుణ . . . పిటిషనరు / రెస్పాండెంట్
And:
ఉద్దండం అప్పల రామనారాయణమూర్తి . . . రెస్పాండెంట్ / పిటిషనరు

టు:
రెస్పాండెంట్ / పిటిషనరు:
ఉద్దండం అప్పల రామనారాయణమూర్తి తండ్రి గోపాలకృష్ణ, 48 సం॥లు, నిరుద్యోగి పెనుగొల్లు గ్రామం, ఎస్.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా.

నోటీసు

పైనెంబరు I.A.లలో రెస్పాండెంట్/పిటిషనరు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీకు చేరనందున ఈ పేపరు ప్రకటన ద్వారా విషయం తెలుసుకుని **తే:04-08-2025ది సోమవారం ఉదయం గం. 10-30 ని॥లకు** పైకోర్టుకు మీరు స్వయంగా లేక మీ లాయరుగారి ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరని లేని పక్షంలో సదరు పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

J.V.B.S.R. శాస్త్రి
యలమంచిలి అడ్వకేట్, యలమంచిలి
తే:11-07-2025 సెల్: 9848835323

In The Court of The Hon'ble V ADJ cum Spl. trial Court for Offences against Woman Act, Eluru, W.G.Dt.
M.V.O.P.No. 85/2025

Between:
Galanki Venkateswara Rao & others ...Petitioners
And
Koppula Sekhar & 2 others ...Respondents

Notice

పై నెంబరు గ్రంథంలో M.V.O.P లో మొదటి 1,2,3 రెస్పాండెంట్ అయిన
1. కొప్పుల శేఖర్, S/o. రవి, లారీ డ్రైవర్ AP 16TV 2949 R/o. 4-4-1/1, C/o. వరద గౌతమ్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వెనుక, విశాఖపట్నం.
2. వరద గౌతమ్, S/o. హరికృష్ణ, లారీ ఓనర్ AP 16TV 2949 R/o. 4-4-1/1, C/o. వరద గౌతమ్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వెనుక, విశాఖపట్నం.
3. టాటా ఎ.ఐ.జి జనరల్ ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్ రిప్రజెంట్ బై బ్రాంచ్ మేనేజర్, జి.వి.కె మాల్, పుణ్యమూర్తులవారి కాలని, పవర్‌పేట, ఏలూరు.

మీకు కోర్టు నుండి చాలాసార్లు సమన్లు పంపించినా తీసుకోవటం లేదు. కావున, కోర్టు వారు **ది. 18-07-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పైన తెలిపిన కోర్టులో ప్రత్యక్షముగా గాని, వకీలు ద్వారా గాని హాజరు కావలెను. లేనిచో కోర్టు వారు మీ పరోక్షమున కేసు తీర్పు వెలువరించెదరు.

B.V. Krishna Reddy
Eluru Advocate, Eluru
Dt: 10-07-2025 Cell: 98486 89999

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో బైకిస్ట్ దుర్మరణం

ప్రజాశక్తి -ములగాడ : భారీ వాహనం కిందపడి బైకిస్ట్ దుర్మరణం పాలైన ఘటన ఐఎన్ఎస్ డేగా, మారుతి సర్కిల్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది, ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలివి. పరవాడ, దేశపాత్రునిపాలేనికి చెందిన రెడ్డి(46) పోర్టులో విధులకు హాజరయ్యేందుకు బైక్‌పై వెళ తుండగా, ట్రాలర్ కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని వివరాలను సేకరించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని కెజిహెచ్‌కు పోస్టుమార్టానికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-నక్కపల్లి : మండలంలో వెదుళ్ళపాలెం జంక్షన్ వద్ద గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందినట్లు ఎస్ఐ సన్నిబాబు తెలిపారు. గోకవరానికి చెందిన లారీ డ్రైవర్ మండపాటి ఏసు (46) వెదుళ్ళపాలెం జంక్షన్ వద్ద లారీని నిలుపుదల చేసి, భోజనం కోసం రోడ్డు దాటి హెూటల్‌కు వెళుతుండగా, బైకు ఢీకొనడంతో తలకు తీవ్ర గాయమైంది. తుని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ లారీ డ్రైవర్ ఏసు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సన్నిబాబు తెలిపారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు పగులగొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు దొంగిలించిన కేసులో నిందితుడిని ఆరిలోవ నేరవిభాగం పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌లో క్రైం ఎసిపి డి.లక్ష్మణరావు, సిఐ చక్రధరరావు, ఎస్ఐ హరికృష్ణ తెలిపిన వివరాలివి. ఆదర్శనగర్, వివేకానందనగర్‌లో నివాసముంటున్న దర్భిని ప్రియా తన భర్తతో కలిసి ఈ నెల 3న ఇంటికి తాళం వేసి పార్వతీపురం వెళ్లారు. ఈ నెల 7న తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంటి వెనుక భాగం తలుపులు పగులగొట్టి బీరువాలోని బంగారు నక్లెస్, రెండు ఉంగరాలు ఒక బ్రాసలేట్ చోరీకిగురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఆరిలోవ పోలీసులు, తోటగరువు, బిఎన్ఆర్‌నగర్ ప్రాంతానికి చెందిన విసకట్ల సాయికుమార్ అలియాస్ ఇంజన్ సాయిని నిందితునిగా నిర్ధారించి, శుక్రవారం ఉదయం పాతడెయిరీఫారం అరెస్ట్ చేశారు. చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

నకిలీ పత్రాలతో భూదందా

- ముగ్గురు నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-మధురవాడ: నకిలీ పత్రాలు సృష్టించి స్థలాన్ని విక్రయించిన కేసులో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నార్త్ జోన్ ఎసిపి అప్పలరాజు తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన ఆర్ఎస్ఎస్ ప్రకాశరావుకు మధురవాడ రేవళ్లపాలెం సమీపంలో బ్యాంక్ ఆఫీసర్స్ హౌసింగ్ లేవుట్‌లో ప్లాట్ నెంబర్ 4లో 300 గజాలు స్థలం ఉంది.ఆ స్థలంలో గతనెల 28న అర్ధరాత్రి మధురవాడ రేవళ్లపాలేనికి చెందిన బి. అనిల్ కుమార్, బి. వెంకటేష్, శ్రీకాకుళం జిల్లాకు చెందిన పొగోటి దిలీప్‌కుమార్ మరికొంతమంది వ్యక్తులు జెసిబితో స్థలాన్ని చదునుచేసి, ప్రహరీ నిర్మాణానికి యత్నించగా, అడ్డుకున్న స్థలయజమానికి బెదిరించడంతో పోలీసులను ఆశ్రయించాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించగా, గత కొన్నేళ్లుగా నిందితులు ఇదే పనిగా ఖాళీజాగాలను ఆక్రమించి, తప్పుడు ధ్రువీకరణలో భూదందాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. ఇదే స్థలాన్ని నకిలీ పత్రాలతో కాకినాడకు చెందిన రామపద్మజ అనే వ్యక్తికి విక్రయించినట్లు స్పష్టం కావడంతో సిపి శంఖబ్రత బాగ్చీ, డిసిపి డాక్టర్ అజిత్ వేజెండ్ల, నార్త్ ఎసిపి పర్యవేక్షణలో సిఐ బాలకృష్ణ, ఎస్ఐ రాము దర్యాప్తు నిర్వహించి, నిందితులను అరెస్ట్ చేశారు. నకిలీ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - నక్కపల్లి : మండలంలో అమలాపురం పంచాయతీలో కొబ్బరి తోటలో గురువారం అర్ధరాత్రి పేకాట శిబిరంపై దాడి చేసి 11 మందిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ కుమారస్వామి తెలిపారు. నిందితుల నుంచి రూ.1,23,385 నగదును స్వాధీనం చేసుకుని,7 బైకులు, ఒక కారును సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు సిఐ కుమారస్వామి వెల్లడించారు.

అదానీ స్మార్ట్‌మీటర్లను అడ్డుకోండి

ప్రజా సమస్యలపై సిపిఎం పాదయాత్రలో జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు పిలుపు : పలుచోట్ల ఇంటింటా స్టిక్కర్ల అతికింపు



పూర్ణామార్కెట్ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ములగాడ: అదానీ ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్‌మీటర్లను ఏర్పాటును ప్రజలంతా అడ్డుకోవాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం 63వ వార్డు కాకర్లలోవ, చింతలోవలో ప్రజా సమస్యలపై సిపిఎం పాదయాత్రలో పాల్గొని మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు ఏర్పాటుతో ప్రజలపై విద్యుత్ భారంతోపాటు కరెంట్ కావాలంటే ముందుగానే డబ్బులు చెల్లించి రీఛార్జి చేసుకోవాల్సిన పరిస్థితులను కల్పిస్తున్నారన్నారు. అంతేకాక రాత్రి, పగలు విద్యుత్ వాడకానికి అనుగుణంగా వేర్వేరు యూనిట్ రేట్లతో ప్రజలపై విపరీతమైన కరెంటు ఛార్జీల వడ్డనకు ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. గడచిన ఎన్నికల్లో స్మార్ట్‌మీటర్లు బిగించబోమని మాటిచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి వైసిపి ప్రభుత్వం బాటలోనే నడుస్తోందని, దీన్ని ప్రజలంతా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. సిపిఎం జోన్ నాయకులు కె..పెంటారావు ఆధ్వర్యంలో కాకర్లలోవ, చింతలోవలో పాదయాత్ర నిర్వహించిన సిపిఎం బృందం, స్మార్ట్‌మీటర్లపై ప్రజలను చైతన్యవంతం చేయడంతోపాటు సమస్యలను సమీకరించింది. ఈనెల 18,19తేదీల్లో సచివాలయాల వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వి.నీలయ్యరాజు, ఈశ్వరరావు, పొన్నాడ రామారావు, ఎన్.శ్రీనివాసరావు, ఎస్.వాసు, జి.నరేష్, పి.రామారావు, ఎం.ఆదినారాయణ, జి. శంకరరావు, సమీన్ పాల్గొన్నారు.

గోపాలపట్నం: అదానీ స్మార్ట్ మీటర్లను బిగించకుండా ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని, సిపిఎం నాయకులు కాకానినగర్‌లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకురాలు బి.రమణి మాట్లాడుతూ, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ ఏర్పాటుతో వినియోగదారులపై అదనపు భారం పడుతుందని,దాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు కరపత్రాలను పంచుతూ, నినాదాలు చేస్తూ ఆందోళన చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు స్వాతి, నీలిమ, విజయలక్ష్మి, వి.ప్రభావతి, బి.లీలా, భవాని పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించనివ్వవద్దని సిపిఎం డివిజన్ నాయకుడు ఈరెల్లి చిరంజీవి పిలుపునిచ్చారు. శుక్రవారం స్మార్ట్‌మీటర్లు బిగించ వద్దంటూ పోస్టరు విడుదల చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో బొడ్డేపల్లి శ్రీరామ నగర్ కాలనీలో మా ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించవద్దు అంటూ స్టిక్కర్‌లను ఇంటింటికి అతికించి ప్రచారం చేసారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, ఇంటి యజమానులు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కోరారు. విద్యుత్ శాఖకు సంబంధం లేకుండానే అదానీ సిబ్బంది ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించడానికి రంగం సిద్ధం చేశారన్నారు. ఇప్పటికే స్మార్ట్ మీటర్లు బిగించిన కమర్షియల్ షాపుల యజమానులు కరెంట్ బిల్లు చూసి గగ్గోలు పెడుతున్నారన్నారు. గృహ యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్మార్ట్ మీటర్లు బిగించకుండా అడ్డుకోవాలని చిరంజీవి కోరారు.

విశాఖ కలెక్టరేట్ : అదానీ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యాన పూర్ణామార్కెట్ వద్ద నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు, స్థానికులు పాల్గొని ప్లకార్డులు ప్రదర్శిస్తూ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జగదాంబ జోన్ సీనియర్ నాయకులు వై.రాజు మాట్లాడుతూ, విద్యుత్తు స్మార్ట్ మీటర్ల వల్ల వినియోగదారుడు ఎంతగానో నష్టపోతారన్నారు. కార్యక్రమంలో సిపిఎం జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి కె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సెకీ ఒప్పందం రద్దు చేయాలి

తగరపువలస : విద్యుత్ స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహమాన్ ప్రజలకు పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక జిఆర్ భవన్‌లో పార్టీ ఏరియా సమితి సమావేశంలో మాట్లాడుతూ, గత ప్రభుత్వం సెకీతో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రూఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాలను రద్దు చేయాలన్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన చంద్రబాబు ఇపుడు మౌనం వహిస్తున్నారని, అధికారంలోకి వచ్చాక ఏడాదిలో నాలుగుసార్లు విద్యుత్‌ఛార్జీల భారం మోపారని మండిపడ్డారు. సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కె సత్య నారాయణ, కార్యవర్గ సభ్యులు ఎం పైడి రాజు, ఏరియా సమితి కార్యదర్శి కానూరు రాంబాబు, సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు పాల్గొన్నారు



కాకానినగర్‌లో స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న సిపిఎం నేత రమణి, తదితరులు



నర్సీపట్నంలో స్మార్ట్‌మీటర్లు వద్దంటూ స్టిక్కర్ల ఆవిష్కరణ

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



బాలాజీ నగర్‌లో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి ఒకటో వార్డు బాలాజీనగర్, పాచిమెట్ట వద్ద రూ 56 లక్షల జివిఎంసి నిధులతో సిమెంట్ రోడ్లు, కల్వర్టులు, కాల్వల నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి,సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం సుపరిపాలనకు తొలి అడుగులో భాగంగా ఆయాగ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. అభివృద్ధిని వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్‌సి బమ్మి అయ్యప్ప నాయుడు, తహశీల్దార్ పైలా రామారావు, ఎఇ సురేష్, టిడిపి నాయకులు తమ్మిన సూరిబాబు, కొప్పల రమేష్, కొప్పల కృష్ణ, గరే చంద్ర మౌళి, సదానంద, డి వెంకటేష్, దొంతల సూర్య, నరవ రామారావు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్ల నియామకం





కుప్ప రామలక్ష్మి, ఉప్పాడ గౌరి

ప్రజాశక్తి - ఆనందపురం: భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఆనంద పురం గ్రామానికి చెందిన జనసేన నేత కుప్ప రామ లక్ష్మి, పెద్దిపాలెం గ్రామానికి చెందిన బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఉప్పాడ గౌరిలను నియమించారు. ఈ సందర్భంగా తమకు పదవినిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, ఎంపీ శ్రీ భరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కూటమి పార్టీల నాయకత్వాలకు వారు ధన్యవాదాలు తెలిపారు శాఖరి శ్రీనుబాబు, కృష్ణయ్య, మజ్జి శ్రీను, శ్రీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు తమ్మిన అప్పలరాజు తదితరులు వారికి అభినందనలు తెలిపారు.

పలువురికి టిబి నిర్ధారణ పరీక్షలు



మధురవాడలో వైద్యశిబిరంలో డాక్టర్ దీపికాదేవి, సిబ్బంది

ప్రజాశక్తి- మధురవాడ : టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం మధురవాడ పిహెచ్‌సి పరిధిలోని కృష్ణానగర్ వృద్ధాశ్రమంలో 35మంది వృద్ధులకు క్షయవ్యాధి నిర్ధారణ వైద్యపరీక్షలు నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ దీపికాదేవి ఆధ్వర్యంలో వృద్ధుల కఫం నమూనాలను సేకరించారు. ఇతర ఆరోగ్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి పరమేశ్వరరావు, టిబి ల్యాబ్ సూపర్వైజర్ వీరబ్రహ్మం, సురేష్ అనూష, కృష్ణ, ఇసాక్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపట్నం : గోపాలపట్నం రైతుబజార్‌లో టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యాన నిర్వహించారు, 46 మందికి కఫం పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో టిబి యూనిట్ సిబ్బంది హెచ్ఎస్ సి.హెచ్ కనకరావు, వి. శ్రీనువాసరావు, జి.వెంకటరమణ, యుపి హెచ్ సిబ్బంది ఎఎన్ఎంలు ఆశావర్కర్లు రైతుబజార్ ఎస్టేట్ అధికారి జి.ప్రసాద్, సహాయకులు పాల్గొన్నారు.

బదిలీ సచివాలయ ఉద్యోగులకు సత్కారం



సచివాలయ ఉద్యోగులను సత్కరిస్తున్న డిప్యూటీ మేయర్

ప్రజాశక్తి- సీతమ్మధార :జివిఎంసి 46వ వార్డులో విధులు నిర్వర్తించి, బదిలీపై వెళుతున్న 27మంది సచివాలయ సిబ్బందిని జివిఎంసి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఘనంగా సన్మానించి, మెమెంటోలు బహూకరించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ వార్డు పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించిన సచివాలయ సిబ్బందిని కొనియాడారు. ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణ మని, కొత్త ప్రదేశాల్లో ఇదే రీతిన సేవలు అందించి మంచిపేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, బి గోవిందరాజు, కె చిన్నా పాల్గొన్నారు

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు దుర్మార్గం



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గణబాబు

ప్రజాశక్తి-గోపాలపట్నం : మహిళల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వారిని రాజకీయాల నుంచి బహిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు అన్నారు. శుక్రవారం బాజీ జంక్షన్ దరి ప్రైవేట్ కల్యాణ మండపంలో విలేకర్లతో మాట్లాడుతూ, ఇటీవల తోటి మహిళా ఎమ్మెల్యే అనికూడా చూడకుండా వైసిపి నేతలు దారుణమైన వ్యాఖ్యలు చేస్తూ వికృతానందంపొందుతున్నారన్నారు.సింహగిరి ప్రదక్షిణను విజయవంతంగా పూర్తిచేయడంపై ఆనందం వ్యక్తం చేస్తూ, ఏర్పాట్లు చేసిన అధికారులు, సహకరించిన ప్రజలు, స్వచ్ఛంద సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దాడి వెంకటరమేష్, బొమ్మిడి రమణ,

పంట కాలువకు నీటి విడుదల



దీవాన్జీ కాలువకు నీటిని విడుదల చేస్తున్న రవిరాజు

ప్రజాశక్తి-పద్మనాభం: మండలంలోని పాండ్రంగి, గొట్టిపల్లి, తాటితూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చిరుత చెరువు , తాటితూరు చెరువులతోపాటు పంటపొలాలకు సాగునీరందించే దీవాన్జీ కాలువకు శుక్రవారం కాలువ ఆయకట్టు చైర్మన్ రాజా సాగి రవికుమార్ రాజు నీటిని విడుదల చేశారు. ఐదేళ్లుగా నిర్లక్ష్యంగా వదిలేయడంతో శివారు ఆయకట్టుకు సాగునీరందించిన స్థితికి చేరుకున్న ఈ కాలువకు స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో మంజూరైన నిధులు రూ.ఏడు లక్షలతో పూడికతీత పనులు చేపట్టారు. ఇపుడు ఖరీఫ్ సీజన్‌కు గోస్తనీ నదిలో మద్ది ఆనకట్ట వద్ద నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో కాలువ డైరెక్టర్లు పిన్నింటి రమణ, కర్రోతువ వెంకట రమణ, కన్నయ్య, గొట్టిపల్లి మాజీ సర్పంచ్ కోరాడ వెంకటనరసింహ నాయుడు, కూటమి నాయకులు మహంతి అప్పలరమణ (శ్రీనివాసరావు), పిన్నింటి వెంకటరావు, కాటమయ్య చెరువు మాజీ అధ్యక్షులు పల్లంటి పాపారావు, మత్స సోమేశ్వరరావు, టి. కృష్ణారావు, బి శ్రీనివాసరావు, పి.కృష్ణ జి అప్పలనారాయణ రైతులు పాల్గొన్నారు సకాలంలో పూడిక తీసినందుకు ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు కు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేసారు.

నేడు చిత్రకారుడు ప్రకాష్‌కు సత్కారం

ప్రజాశక్తి -ములగాడ: సంస్కార భారతి విశాఖ మహానగర్ ఆధ్వర్యంలో ప్రముఖ చిత్రకారులు జివిఎస్ ప్రకాష్‌ను ఈనెల 12న శనివారం ద్వారకానగర్ శ్రీకృష్ణా విద్యా మందిర్ సత్కరించనున్నట్లు నిర్వాహక అధ్యక్షుడు పి.కృష్ణమోహన్, కార్యదర్శి డి. జగన్నాధరావు, వి.శేఖర్,హేమంత్ సాయి. తెలిపారు. ఈ సందర్భంగా చిత్రకళ పోటీలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులను అందజేస్తారన్నారు. చిత్రలేఖనం మాస పత్రిక ఎడిటర్ ద్వారపూడి శ్రీనివాస్ పాల్గొంటారన్నారు.

సిపిఎం, ప్రజా సంఘాల నేతలపై అక్రమ కేసు కొట్టివేత

ప్రజాశక్తి-చోడవరం

కె.కోటపాడు మండలం కె.సంతపాలెంలో దళితులు భూమి విషయంలో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులపై పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్రమంగా బనాయించిన కేసులను అడిషినల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి శుక్రవారం కొట్టివేశారు. కోర్టు తీర్పు పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి వెంకన్న హర్షం వ్యక్తం చేశారు. ఇది పేదలు, ప్రజా సంఘాల విజయమని ఆయన పేర్కొన్నారు.

కె.సంతపాలెంలో 1970 దశకంలో 18 ఎకారాల అసైన్డ్ భూమిని దళితులకు, పేదలకు ప్రభుత్వం ఇచ్చింది. ఈ భూములను అదే పంచాయితీకి చెందిన పెత్తందారులు ఆక్రమించుకున్నారు. ఆ భూములను తిరిగి తమకు అప్పగించాలని 2018 సంవత్సరంలో బాధిత దళితులు పోరాటం చేయగా, వారికి సిపిఎం, ప్రజా సంఘాల నేతలు మద్దతుగా నిలిచారు. దళితుల తరుపున అప్పటి తహాశీల్దార్‌ను అడిగినందుకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యర్రా దేముడు, సిఐటియు మండల నాయకులు జి.చింతాలు, ఈర్లె నాయుడుబాబుతో పాటు ఎస్‌సి కాలనీకి చెందిన దళితులు నిమిడితల్లి సింహచలం, ఏగాటి లింగరాజు తదితరులపై ఐపిసి సెక్షన్ 352 /18 కింద అధికారులు అక్రమంగా కేసులు బనాయించారు. 2018 లోనే ఈ భూ వివాదాన్ని పరిశీలించి విచారణ చేసిన అనంతరం నాటి అనకాపల్లి ఆర్‌డిఓ 9/77 యాక్ట్ ప్రకారం ఈ భూములు దళితులకే చెందుతాయని నిర్ధారించి బాధిత దళితులకు అప్పటించారు. అయిప్పటికీ రెవెన్యూ అధికారులు పోలీసులు పెట్టిన తప్పులు కేసులు కారణంగా దాదాపుగా ఏడు సంవత్సరాలు కోర్టులో కేసు నడిచింది. కోర్టులో సాక్షాధారాలు రుజువు కానందున కోర్టు ఈ కేసును కొట్టివేస్తూ శుక్రవారం తీర్పు ఇవ్వడం జరిగింది. న్యాయవాది సితా వెంకటరావు ఈ కేసును వాదించారు. కార్యక్రమంలో కేసు నుండి విముక్తి పొందిన వారితో పాటు సిపిఎం నాయకులు గండి నాయనబాబు, గాడి ప్రసాద్ పాల్గొన్నారు.


తీర్పు అనంతరం కోర్టు బయట నినాదాలు చేస్తున్న నాయకులు

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు టెక్నికల్ వేతనాలు చెల్లించాలని, గత ప్రభుత్వం సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని, 12వ పిఆర్‌సి ప్రకటించాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ రంగంలోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తుంటే కూటమి ప్రభుత్వం 10 గంటలకు పని విధానం పెంచి పరోక్షంగా వేతనాలు కుదించేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నిమ్మకాల నర్సింహా మూర్తి, బంగారు రవి కుమార్, సింగం పల్లి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గొడుగుల పంపిణీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : సత్య సాయిబాబా 100వ జన్మదిన వేడుకల్లో భాగంగా శుక్రవారం తామరబ్బ, సమ్మెద తదితర గిరిజన గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 217 మందికి సత్య సాయి కమిటీ సభ్యులు గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సుధాకర్ మౌళి, కల్లూరు అప్పలనాయుడు, ఆదిరెడ్డి కన్నబాబు, కోరుకొండ పెంటారావు, కోటాన రాంబాబు, హెచ్‌ఎం, స్కూల్ కమిటీ చైర్మన్‌లు, సత్యసాయి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం మండలంలోని దొప్పెర్ల గ్రామంలో టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పీలా తులసీరాము, పల్లి వెంకటరావు, మామిడి శివ అప్పారావు, బండి సూరిబాబు పాల్గొన్నారు.

అనకాపల్లి రూరల్ : మండలంలోని వెంకుపాలెం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారం చేస్తూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్రి బాబి, సరగడం నాగేశ్వరరావు, పోలమరశెట్టి సూరిబాబు ,ఆడారి నారాయణరావు పాల్గొన్నారు.


మహిళలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ నాగజగదీష్

జీవిత బీమా పాలసీపై జిఎస్‌టి తొలగించాలి



మాట్లాడుతున్న నాగరాజు

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రజలు కడుతున్న జీవిత బీమా పాలసీ మీద వేస్తున్న జిఎస్‌టిని తొలగించాలని యల్‌ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ డివిజన్ అధ్యక్షులు యమ్ నాగరాజు డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం స్థానిక బ్రాంచ్ అధ్యక్షులు పెంటకోట సైదు నాయుడు అధ్యక్షతన ఈసి మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీమా సుగుమ్ అనే పేరుతో గతంలో ఏజెంట్స్‌కి వ్యతిరేకంగా తెరమీదకి తేవడంతో ఆందోళన కార్యక్రమం చేపట్టామని, దీంతో యాజమాన్యం వెనక్కి తగ్గి పేరు మార్పు చేసి మళ్ళీ తెర మీదకి తెస్తుందని తెలిపారు. క్లా బ్యాక్ అంశం మీద ఏజెంట్స్ నిరంతరం పోరాటం చేయాలన్నారు. కస్టమర్స్‌కి బోనస్ రేట్లు పెంచాలని, కస్టమర్స్ కడుతున్న ప్రీమియంపై విధిస్తున్న జీయస్టీని తొలగించాలని డిమాండ్ చేశారు. ఏజెంట్స్ గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచాలని, మెడిక్లెయిమ్ పెంచాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ ట్రెజరర్ త్రిమూర్తులు, రూరల్ అధ్యక్షులు రమణబాబు, జాయింట్ సెక్రటరీ ఈశ్వరరావు, స్టేట్ కమిటీ మెంబర్ గొర్లి శంకరరావు, సెక్రటరీ కరణం మాణిక్యారావు, ట్రెజరర్ రొంగళి అప్పారావు, కేయల్‌ఆర్‌కే నాయుడు, వైస్ ప్రెసిడెంట్లు ఐతా రాము, జాయింట్ సెక్రటరీ దుర్గారావు, చిన అప్పారావు, వెన్నల సన్యాసిరావు, హనుమంతరావు, ఉప్పునూరి అప్పారావు, అప్పలనాయుడు, టి. సత్యనారాయణ, సాసుబిల్లి సత్యారావు, చింత సురేష్, అలంక నాగేష్, వానపల్లి కన్నారావు, కృష్ణమూర్తి జగ్గారావు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి ఒక్కరి సమస్యలను వ్యక్తిగతంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఈ విధమైన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తామన్నారు.

మార్కెట్ ధరకు మూడు రెట్లు అదనంగా పరిహారం ఇవ్వాలి

ఉగ్గినపాలెం రైతుల డిమాండ్


సమావేశంలో పాల్గొన్న అధికారులు, బాధిత రైతులు

ప్రజాశక్తి-కశింకోట : సుజల స్రవంతి ప్రాజెక్ట్‌కు సంబంధించి భూములు కోల్పోయే రైతులకు మార్కెట్ ధరకు మూడు రెట్లు అదనంగా పరిహారం ఇవ్వాలని మండలంలోని ఉగ్గినపాలెం రైతులు డిమాండ్ చేశారు. ఉగ్గినపాలెం రెవిన్యూ పరిధిలో భూసేకరణకు సంబంధించి భూమికి రేటు నిర్ణయించేందుకు శుక్రవారం గ్రామ సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజల స్రవంతి ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి మాట్లాడుతూ మార్కెట్ రేటు ప్రకారం ఎకరాకు రూ.45 లక్షలు వరకు అంచనా ఉందని, దానికి రెండున్నర రెట్లు ప్రభుత్వం అందించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయితే రైతులు మాత్రం 3 రెట్లు అదనంగా అందించాలని కోరారు. రైతుల సమక్షంలోనే సర్వే జరిపి, హద్దులు నిర్ణయించి రైతు దగ్గర సంతకాలు తీసుకుని మళ్లీ అధికారులు, రైతులు సమక్షంలో సమావేశం జరిగిన తరువాతే భూసేకరణ జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. నిర్వాసిత రైతులు మాట్లాడుతూ ఎకరా భూమికి ఇప్పటి ధరలు బట్టి కోటీ 50 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలగ గున్నయ్య నాయుడు, టిడిపి కూటమి నాయకులు ఉగ్గిన రమణమూర్తి, కలగ సోమేశ్వరరావు, కలగ పార్వతి, కలగ గోవింద, బలిజి ముసిలి నాయుడు, నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.


మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

12 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-అనకాపల్లి : అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న 12 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొని, ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఈ మేరకు అనకాపల్లి పట్టణ సిఐ విజయ్ కుమార్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం ఎస్సై ఈశ్వరరావుకు అందిన సమాచారం మేరకు అనకాపల్లి రైల్వే స్టేషన్ గూడ్స్ రోడ్ జంక్షన్ వద్ద ఇద్దరు అనుమానుతుల్ని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనున్న మూడు బ్యాగులు తనిఖీ చేయగా 12 కేజీలు గంజాయి పట్టుబడింది. ఈ గంజాయి అల్లూరి ఏజెన్సీ ప్రాంతం నుంచి కొనుగోలు చేసి మహారాష్ట్రలో విక్రయించడానికి తీసుకు వెళున్నట్లుగా విచారణలో వెల్లడైంది. పట్టుబడ్డ ఇద్దరు నిందితులు మహారాష్ట్ర చెందిన వారిగా పేర్కొన్నారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరుగుతుందని సీఐ విజయ్ కుమార్ తెలిపారు.

స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని గరిసింగి, చినగంగవరం గ్రామాల్లో ఎంపీడీవో ఎంవి.సువర్ణరాజు ఆధ్వర్యంలో శుక్రవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రపరిచి, జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. డ్రైనేజీల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. చెత్త సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి, హరిత రాయబారులకు సూచనలు చేశారు. సర్పంచ్ గూడెపు రాము, ఎంపీటీసీ కోలా వెంకటరమణ(గోపి), స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఈసీ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

శతశాతం ఉత్తీర్ణత సాధించాలి : ఆర్‌జెడి

ప్రజాశక్తి-కశింకోట : విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయ్ కుమార్ అన్నారు. స్థానిక బాలికల హైస్కూల్‌ను శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా బోధనలో ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ముందుగా భోజనాలు తయారు విధానాన్ని పరిశీలించారు. అనంతరం బాలికలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, మండల విద్యాశాఖ అధికారి సూర్యనారాయణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జెడ్‌పి హైస్కూల్‌లో మరుగుదొడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని మల్లునాయుడు పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను శుక్రవారం ఎంఈఓ-2 రవీంద్రబాబు, గ్రామ సర్పంచ్ బోను దేవుడమ్మ గంగనాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గాంబ పిఎసిఎస్ చైర్మన్‌గా దేముడు

ప్రజాశక్తి-సబ్బవరం : రాష్ట్ర ప్రభుత్వం పిఎసిఎస్‌లకు త్రిసభ్య కమిటీ సభ్యులతో నియమించి నామినేట్ పోస్టుల్లో భాగంగా మండలంలోని దుర్గాంబ పిఎసిఎస్ చైర్మన్‌గా మల్లునాయుడుపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గండి దేముడు ఎంపిక కాగా, సబ్బవరం చిన్నగొల్లలపాలెంకు చెందిన పల్లా తాతారావు, పైడివాడ అగ్రహారం గ్రామానికి చెందిన బొబ్బరి కన్నారావు డైరెక్టర్లుగా నియమితులయ్యారు. వీరికి టిడిపి నేతలు అభినందనలు తెలిపారు. గండి దేముడును శాప్ డైరెక్టర్ పిబివిఎస్ఎన్ రాజు సాలువతో సత్కరించారు.


గండి దేముడును సత్కరిస్తున్న పిబివిఎస్ఎన్.రాజు



కేక్ కట్ చేస్తున్న వైసిపి నేతలు

ఘనంగా కన్నబాబురాజు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు 74వ జన్మదిన వేడుకలు అచ్యుతాపురంలో శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దేశంశెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు సియాద్రి నాగ నూకరాజు, ఎంపీటీసీ సభ్యుడు శనివాడ జువాల నాయుడు, కోన బుజ్జి, లాలం రాంబాబు, ఎం సూర్యనారాయణ, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని అసకపల్లి పంచాయితీ శివారు ఎరుకు నాయుడుపాలెం గ్రామంలో టీడీపీ క్రియాశీలక కార్యకర్త రాపర్తి త్రినాథ్ మరణించగా, ఆయన కుటుంబాన్ని పెందుర్తి టీడీపీ ఇన్‌ఛార్జి గండి బాబ్జి శుక్రవారం పరామర్శించారు. వారి కుటుంబానికి తన సొంత నిధులు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. త్రినాథ్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి, బరినికాన సాయినాధరావు, శాప్ డైరెక్టర్ పీబీవీఎస్ రాజు, మాజీ ఎంపీపీ గండి దేముడు, పార్టీ మండల అధ్యక్షులు గండి ముత్యాలునాయుడు, బలిరెడ్డి అప్పారావు, రాపర్తి బాబురావు, గవర సత్యనారాయణ, చల్లా అప్పలనాయుడు , ఈపు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, జీవో 77 రద్దు చేయాలని, డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్స్ ప్రక్రియను ప్రారంభించాలని, తల్లికి వందనం పథకం పూర్తిస్థాయిలో అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యాన కలెక్టర్ కార్యాలయం వద్ద అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ప్లేట్లు పట్టుకొని అడుక్కుంటూ నిరసన తెలియజేశారు. అనంతరం ఏవో విజయ్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్య అవకాశాలను దూరం చేసే జీవో నెం. 77 ను రద్దు చేస్తామని నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చి నేడు పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జగదీష్, సింహాద్రి, మణికంఠ, రవి, దేవా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ సొమ్ము రూ. 6400 కోట్ల బకాయిలను విడుదల చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.

వ్యవసాయ భూములు సేకరించడం సరికాదు

ప్రజాశక్తి-కె.కోటపాడు : వ్యవసాయానికి యోగ్యమైన భూములను పరిశ్రమలకు ఇచ్చేది లేదని రైతులు ఒకపక్క చెబుతున్న రహస్యంగా భూములు సర్వే చేపట్టడం దుర్మార్గమని సిపిఐ జిల్లాసహాయ కార్యదర్శి రాజాన దొరబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని ఆర్లి, చింతపాలెం గ్రామాల మధ్యలో భూములను పరిశీలించి రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ జెడ్ నిర్మాణానికి కావాల్సిన 1200 ఎకరాలు సేకరణకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పి ప్రమాదకర కంపెనీలు తీసుకువచ్చి పచ్చటి పంట పొలాలను నాశనం చేయడానికి ప్రయత్నిస్తే ఊరుకోమన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేచలపు కాసుబాబు, గొర్లే దేవుడి బాబు, రెడ్డి అప్పలనాయుడు, సీమసిరి సూర్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ నేత రాజాన దొరబాబు

గంజాయి రవాణాపై కఠినంగా వ్యవహరించాలి

జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా

ప్రజాశక్తి-దేవరాపల్లి : గంజాయి అక్రమ రవాణా పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా పోలీసులను ఆదేశించారు. దేవరాపల్లి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆకస్మిక సందర్శించి తనిఖీ చేశారు. స్టేషన్‌లో శుభ్రత, నిర్వహణ, రికార్డుల ప్రామాణికత, కేసుల పెండింగ్ స్థితి తదితర అంశాలను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు పరిశీలించిన ఎస్పీ, వాటి ప్రగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాత కేసులను వేగంగా పరిష్కరించాని సూచించారు. స్థానిక నేరాల స్వరూపం, నేర చరిత్ర గల వ్యక్తుల వివరాలను సేకరించిన ఎస్పీ, అనుమానితులపై నిరంతర గమనింపు కొనసాగించాలన్నారు. అవసరమైతే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. గంజాయిపై బలమైన మానిటరింగ్, కఠిన చర్యలే పరిష్కారమని స్పష్టం చేశారు. మహిళలు, విద్యార్థులు 'శక్తి' యాప్‌ను ఉపయోగించి తక్షణ సహాయం పొందేలా అవగాహన పెంచాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలోనూ, ప్రాధాన్యత ప్రాంతాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేసి నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం శ్రీరామపురం చెక్‌పోస్టును ఎస్‌పి సందర్శించారు. వాహన తనిఖీలను మరింత విస్తృతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కె.కోటపాడు సీఐ పి.పైడపునాయుడు, దేవరాపల్లి ఎస్సై టి.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. శుక్రవారం ఏ కోడూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాపై డైనమిక్ చెకింగ్ నిర్వహించాలన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన 1972 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందించాలన్న విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కె.కోటపాడు సిఐ పైడపునాయుడు, ఎస్సై లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

ప్రమాదంలో గాయపడిన ఆశా కార్యకర్తకు

మెరుగైన వైద్యం అందించాలి



ఆసుపత్రిలో గంగాదేవిని పరామర్శిస్తున్న యూనియన్ నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆశా కార్యకర్తకు మెరుగైన వైద్యం అందించాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే శాంతి, ఈ పార్వతి డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు తమ గ్రామ పరిధిలో డ్యూటీ చేయాల్సి ఉండగా, కసింకోట పిహెచ్‌సి పరిధిలో రామాపురం వెల్నెస్ సెంటర్ (సబ్ సెంటర్)లో రోజుకు ఒక ఆశా కార్యకర్తకు అధికారులు డ్యూటీ వేశారు. శుక్రవారం డ్యూటీ చేసుకొని తిరిగి వస్తున్న కొత్తూరు ఆశా కార్యకర్త గంగాదేవి ప్రయాణిస్తున్న ఆటో ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో గంగాదేవికి గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో ఆమెను సంఘం నాయకులు శాంతి, పార్వతి, లక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకర్రావు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు సబ్ సెంటర్లో డ్యూటీలు వేయకూడదని ఉన్నతాధికారులు చెబుతున్న దానికి భిన్నంగా రామాపురం వెల్నెస్ సెంటర్లో రోజుకు ఒక ఆశా కార్యకర్తకి డ్యూటీ వేయడం సరికాదన్నారు. ఇలా డ్యూటీకి వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగిందని, ఇది అధికారుల తప్పిదమని, అందువల్ల ప్రమాదంలో గాయపడిన గంగాదేవికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. వెల్నెస్ సెంటర్లు, సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డ్యూటీలు ఆశా కార్యకర్తలకు వేయకూడదని, నిబంధనలకు విరుద్ధంగా డ్యూటీ వేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

చెత్త నుండి సంపద సృష్టించాలి : జెడ్పీ సీఈవో

ప్రజాశక్తి-సబ్బవరం : గ్రామాల్లో సేకరించిన చెత్తను తడిచెత్త, పొడిచెత్తగా వేరు చేసి ఆ వ్యర్థాల నుంచి ఎరువులను తయారు చేసి సంపద సృష్టించుకోవాలని జెడ్పీ సీఈవో నారాయణమూర్తి అన్నారు. మండలంలోని మొగలిపురం గ్రామంలో శుక్రవారం అయన పర్యటించి ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ వద్ద వర్మీకంపోస్ట్ పరిశీలించి వాటి వినియోగం గూర్చి అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంక్ పరిశీలించి శానిటేషన్ క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. కొత్త సచివాలయాన్ని సందర్శించి నిర్మాణ పనులు పరిశీలించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన జల్ జీవన్ మిషన్ పనులు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.పద్మజ, ఈవోఆర్డి చైతన్య, పంచాయతీ సెక్రెటరీ రజని, గ్రామ పెద్దలు తమరాన బంగారు నాయుడు, అంగటి నానాజీ, సత్యనారాయణ, మేడపాటి రాము, గండి నరేష్, బైలపూడి పోతు నాయుడు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కెజిబివిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- రాంబిల్లి : రాంబిల్లి మండలం కుండలదేవునిపాలెం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో అభివృద్ధికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. కెజిబివి భవనం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెమిస్ట్రీ ల్యాబ్, బాలికలు వసతి గృహం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అధికారులు ఉపాధ్యాయులు, జనసేన మండల అధ్యక్షులు అప్పల నూకన్న దొర, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రేమ సమాజం పిల్లలకు రొట్టెలు, బిస్కెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట : మండలంలో తాళ్ళపాలెం గ్రామానికి చెందిన కాయల వెంకట శ్యామల మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె భర్త కాయల సత్యనారాయణ పిల్లలు శౌర్య ధీరజ్ నాయుడు జాన్విశ్రీ తల్లితండ్రులు గుమ్మడి వెంకటరమణ ఈశ్వరమ్మలు కొక్కిరపల్లి ప్రేమసమాజంలో వున్న వృద్ధులకు, పిల్లలకు టిఫిన్, భోజనం, రొట్టెలు, పాలు, చాక్లెట్లు, బిస్కెట్లు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రేమ సమాజం నిర్వాహకులు రామకృష్ణ, యన్‌జి పాలెం పాల సంఘం ప్రెసిడెంట్ గౌతు బాబురావు, జెర్రిపోతుల నూకునాయుడు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట : ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బాధితులకు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ శుక్రవారం అందజేశారు. ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిన కశింకోట గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త దేవర అయ్యప్ప కుటుంబానికి 5లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి నుండి మంజూరైన కశింకోట గ్రామానికి చెందిన పల్లపోతుల ప్రియంకకు రూ.60వేలు, భీశెట్టి అప్పల రాజుకు రూ.20వేలు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పరమేశ్వరావు, వేగి గోపికృష్ణ, సిదిరెడ్డి శ్రీను, మాజీ ఎంపిపి పంచదార్ల లక్ష్మి పాల్గొన్నారు.



వికలాంగుడు సన్యాసినాయుడు

మా గృహానికి ఇంటి పన్ను వేయండి

వికలాంగుడు వేడుకోలు

ప్రజాశక్తి-రాంబిల్లి : రాంబిల్లి మండలం, దిమిలి గ్రామపంచాయతీలో 16 సంవత్సరాలుగా గ్రామకంఠ స్థలంలో ఇల్లు నిర్మించుకొని ఉంటున్న తమ గృహానికి ఇంటి పన్ను వేయాలని గ్రామానికి చెందిన వికలాంగుడు తిమ్మాపతిని సన్యాసినాయుడు అధికారులను వేడుకుంటున్నారు. సన్యాసినాయుడు నివాసముంటున్న పెంకుటిల్లుకు ఇంటి పన్ను వేయమని గ్రామపంచాయతీ సచివాలయం అధికారుల చుట్టూ, మండల అధికారుల చుట్టూ ఎన్ని మార్లు తిరిగినా, అభ్యర్థించినా, లెటర్లు పెట్టినా ఇంటి పన్ను వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇంటికి ఇంటి పన్ను వేయడానికి అధికారులకు వచ్చిన అభ్యంతరం ఏమిటో తనకు తెలియడం లేదని పత్రికా విలేకరుల ముందు సన్యాసినాయుడు వాపోయాడు. ఇంటికి ఇంటి పన్ను లేకపోవడంతో మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వ సహాయం అందడం లేదని తెలిపారు. తాను వికలాంగుడిని కావడం వల్ల బహిర్భూమికి దూరంగా వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నానని, తన సమస్యను ఉన్నతాధికారులకు తెలియపరిచి, పరిష్కరించాలని కోరుతున్నాడు. తమ ఇంటికి పన్ను వేసే విధంగా సహకరించాలని విలేకర్లను వేడుకున్నాడు.

ఆర్మీలో అహిర్ రెజిమెంట్‌ను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆర్మీలో అహిర్ రెజిమెంటును పునరుద్ధరించాలని కోరుతూ అనకాపల్లి పట్టణం గాంధీ నగర్ నుండి నెహ్రూ చౌక్ వరకు శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షురాలు ఎస్. మహేశ్వరి యాదవ్ చేపట్టిన ఈ యాత్రకు యాదవ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో యాదవ నాయకులు దొడ్డక ఆంజనేయ మూర్తి, నడ్డి నాగ మల్లీశ్వరి యాదవ్, కలశ యాత్ర కన్వీనర్ బంకా దత్తాత్రేయ యాదవ్, పల్లా రాజేశ్వరరావు యాదవ్, బోయిన భాను మూర్తి యాదవ్, కోన నాగేశ్వరరావు, నడ్డి రామలింగేశ్వర యాదవ్, కె. చరణ్ యాదవ్, యర్రాకుల శ్రీనివాసరావు యాదవ్ పాల్గొన్నారు.

మూడు సమస్యలపై ఫిర్యాదులు

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల లెవల్ కోఆర్డినేషన్ కమిటీలో మూడు సమస్యలతో బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి వి.లక్ష్మి సుభాని మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సమస్య పరిష్కారం కోసం కమిటీ పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వివి.రవికుమార్, స్థానిక ఎస్ఐ మనోజ్ కుమార్, డిటి, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి



చీడికాడలో చెత్త తరలింపును పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి-చీడికాడ:గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీవో వి హేమ సుందర్రావు తెలిపారు. గ్రామాల్లో మంచినీటి పథకాల చుట్టూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంచినీటి పథకాల చుట్టూ మురుగునీరు నిల్వ ఉంటే నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. డ్రైనేజీలు నిర్మాణానికి శ్రీకారం చుట్టామని 15వ ఆర్థిక సంఘం నిధులు నుండి నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయమని కార్యదర్శులకు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో చెత్త నుండి సంపద తయారు చేయడంతో పంచాయితీకి ఆదాయం లభిస్తుందని, అదేవిధంగా రైతులకు ఎరువు లభిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో తడి పొడి చెత్త వేరువేరుగా చేసి పారిశుధ్య కార్మికులకు అందించేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత పంచాయతీ పాలకవర్గానికి, పంచాయతీ కార్యదర్శులకు ఉందన్నారు.

కోటవురట్ల:పారిశుధ్ధ్య నిర్మూలనకు ప్రధానంగా ప్రజలు సహకరించాలని తంగేడు గ్రామ సర్పంచ్ శివప్రసాద్ కోరారు. శుక్రవారం గ్రామంలో ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో రఘురాం సచివాలయ సిబ్బందితో కలిసి పరిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సర్పంచ్ శివప్రసాద్ మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామస్తులంతా సహకరించాలని కోరారు. ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ, చెత్త నుండి సంపద కేంద్రాలకు చెత్తను తరలించడంలో నిర్లక్ష్యం చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పారిశుధ్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



నక్కపల్లిలో పరిశీలిస్తున్న ఎంపిడిఒ

నక్కపల్లి :గ్రామాల్లో ఇంటింటా తడి పొడి చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీడీవో డి సీతారామరాజు అన్నారు. మండలంలో దేవవరం పంచాయతీ శివారు ఒడ్డిమెట్ట గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఇంటింటా తడి పొడి చెత్త సేకరణ, పారిశుధ్ధ్య పనులను పరిశీలించారు. తడి పొడి చెత్త సేకరణ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించి, సంపదను సృష్టించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీలు



ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎం అండ్ హెచ్ఓఒ

ప్రజాశక్తి- సీతమ్మధార:ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని డిఎంహెచ్ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావు జెండా ఊపి ప్రారంబించారు. సత్యం జంక్షన్ మీదుగా మరలా డిఎంహెచ్ఒ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ డాక్టర్ జగదీశ్వరరావు మాట్లాడతూ ప్రణాళికాబద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం, అంతరం అవసరం'అనే నినాదంతో ఈ ఏడాది ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఐయుసిడి, నోటిమాత్రలు, అంతర ఇంజక్షన్లు, నిరోధ్‌లు వంటి కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులపై యుపిహెచ్‌సిలో ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బంది ప్రజలకు చైతన్య పరచాలని సూచించారు. జిల్లా విస్తరణ,ప్రచారణ అధికారి బి.నాగేశ్వర్ మాట్లాడుతూ టీనేజ్‌లో గర్భం దాల్చకుండా చూసుకోవాలన్నారు. జిల్లా గణాంక అధికారి బి.విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భిణులు, పోషకాహారం ప్రణాళిక ప్రకారం వాక్సినేషన్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్.ఆర్.రమేష్, డిఎల్‌టిఒ డాక్టర్ హారిక, ఆర్‌బిఎస్‌కె జిల్లా సమన్వయకర్త, డాక్టర్ ఎన్.వి.సమత, డబ్ల్యుహెచ్ఒ జిల్లా ప్రోగ్రాం అధికారులు, శశి భూషణ్, డిపిఒ ఎన్‌హెచఎం, మలేరియా సిబ్బంది, టి.బి సిబ్బంది, వైద్య ఆరోగ్య కార్యాలయ సిబ్బంది, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు నాగభూషణం, ఎంపిహెచ్ఇఒ పాల్గొన్నారు.

పొగాకు నిర్మూలనపై సంతకాల సేకరణ

పొగాకు వాడకానికి వ్యతిరేకంగా, నిర్లక్ష్యపు వ్యసనాల దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు డిఎంహెచ్ఒ కార్యాలయంలో 'పొగాకు నిర్మూలన'కు సంతకాలు సేకరణ చేపట్టారు. డిఎంహెచ్ఒ డాక్టర్ జగదీశ్వరరావు మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి తమ బాధ్యతగా పొగాకు నిర్మూలనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

కోటవురట్ల: గర్భిణీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి ప్రధాన కూడలి వరకు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు, సందర్భంగా వారు మాట్లాడుతూ, గర్భిణీలు తల్లి శిశువు ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు శ్రద్ధ చూపాలని సకాలంలో వైద్యులను సంప్రదించి వైద్య సలహాలు మేరకు చికిత్స మందులు తీసుకోవాలన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రావికమతం:చాలా తక్కువ వయసులో తల్లి కావడంతో తల్లికి, బిడ్డకు అనేక రకాల అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుందని కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సురేఖ తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాల్యవివాహాలకు తల్లిదండ్రులు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. వైద్యుల సూచనలు,సలహాలు తీసుకోవడం ఎంతో మేలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పాతాళ రామారావు, హెల్త్ ఎడ్యుకేటర్ రమణమ్మ, ఆరోగ్య సిబ్బంది పనులు పాల్గొన్నారు.



కోటవురట్లలో ర్యాలీ చేపడుతున్న వైద్య సిబ్బంది

దేవరాపల్లి : ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ పూజ్యమేఘన, వైద్య సిబ్బంది ఎం.ఆనంద్, అప్పలనర్సమ్మ, పుష్పరాజు, లక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యశోద ఆధ్వర్యంలో ప్రపంచ జనభా దినోత్సవ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది సత్య నారాయణ ఫీల్డ్ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ఉమ్మడి విశాఖపట్నం జిల్లా సెట్విస్, జిల్లా యువజన సర్వీసులు శాఖ ఆధ్వర్యంలో అయ్యన్న విద్యా సంస్థలలో జూనియర్, డిగ్రీ కాలేజీ విద్యార్థులకు జనాభా నియంత్రణపై వ్యాస రచన, డిబేట్ కాంపిటీషన్లు నిర్వహించారు. సెట్విజ్ కో-ఆర్డినేటర్ ఎస్ఎ.బాబు, అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.

సబ్బవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సీతాలక్ష్మి మాట్లాడుతూ జనాభా నియంత్రణ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. శంకర్, అధ్యాపకులు ఎస్.సత్యనారాయణ, ఎంవి.రామకృష్ణ, ఎం. గోవిందరావు, బి. లక్ష్మి, ఎల్.గణేశ్ పాల్గొన్నారు.



ఎరువులను విక్రయిస్తున్న సర్పంచ్

చెత్త నుండి సంపదతో పంచాయతీకి ఆదాయం

ప్రజాశక్తి -చీడికాడ:చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలతో పంచాయతీకి ఆదాయం కలుగుతుందని మండల డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్ చంద్రశేఖర రావు తెలిపారు. మండలంలోని జి కొత్తపల్లి గ్రామ పంచాయతీ లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద తయారు చేసిన వర్మీ కొంపోస్ట్ ఎరువు జి. కొత్తపల్లి రైతు చిరికి రాము కి 160 కేజీలు సర్పంచ్ కొల్లి సూర్యనారాయణ చేతులు మీదుగా శుక్రవారం విక్రయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ చెత్తను సంపదగా మార్చడం వల్ల పంచాయతీకి ఆదాయం చేకూరడమే కాకుండా రైతుకు నాణ్యత గల ఎరువును అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శులు గోపి, పద్మ, స్రవంతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



కేక్‌ను కట్ చేస్తున్న ఉద్యోగులు

ఎపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావం

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్: ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. జోనల్ కార్యదర్శి వై రమణ కార్మిక జెండా ఆవిష్కరణ చేశారు. ఉద్యోగులకు స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సి వి మూర్తి, నర్సీపట్నం డిపో సెక్రెటరీ బల్లా శ్రీను, డిపో ప్రెసిడెంట్ డీఈ రావు, పీవీఎస్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు, డిపో కమిటీ సభ్యులు, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

14వ తేదీ నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి -కోటవురట్ల: నర్సీపట్నంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమానికి స్పందన లభిస్తుందని కళాశాల నిర్వాహకులు తెలిపారు. ఇంటర్మీడియట్ డిగ్రీ డిప్లమో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని విజయోగించుకోవాలని ఈనెల 14 నుంచి క్లాసులు ప్రారంభమవుతాయని కళాశాల నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు.

దుర్గాదేవి ఆలయంలో పూజలు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని చోద్యం శ్రీదుర్గాదేవి ఆలయం వద్ద శుక్రవారం ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో గ్రామానికి చెందిన మహిళలు ఈ కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచి అమ్మవారిని భక్తులు భారీగా దర్శించుకున్నారు.

పిఎసిఎస్ అధ్యక్షుల నియామకం

ప్రజాశక్తి-గొలుగొండ: గొలుగొండ మండలం చోద్యం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఎసిఎస్) అధ్యక్షులుగా కొత్తమల్లంపేట గ్రామానికి చెందిన చిటికెల సాంబమూర్తి నియమితుల య్యారు. మాజీ సర్పంచ్, పార్టీలో సీనియర్ నాయకుడైన సాంబమూర్తిని అధ్యక్షులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే అధ్యక్షుడుతో పాటుగా రేగుబల్ల సాంబశివ, కొరుప్రోలు నూకరాజులను డైరెక్టర్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా చిటికెల సాంబమూర్తి మాట్లాడుతూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా రైతుల సంక్షేమానికి సంఘ అభివృద్ధికి పాటుపడతానని సాంబమూర్తి తెలిపారు.



చిటికెల సాంబమూర్తి



కోటవురట్లలో జనార్ధన్‌ను సత్కరిస్తున్న నాయకులు

కోటవురట్ల: ప్రాథమిక సహకార సంఘం నూతన అధ్యక్షుని వేచలపు జనార్ధన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. టిడిపి జిల్లా కార్యదర్శి లాలం కాసినాయుడు, మండల టిడిపి అధ్యక్షులు లింగన్న నాయుడు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు తక్కువ వడ్డీకి వ్యవసాయ రుణాలు అందించడంతోపాటు వ్యవసాయ పరికరాలను, విత్తనాలను, ఎరువులను సకాలంలో అందే విధంగా చర్యలు చేపడతామన్నారు, ఆయనతోపాటు కార్యవర్గ సభ్యులుగా చిటికెల సత్యనారాయణ, సుంకర నూకి నాయుడు బాధ్యతలు స్వీకరించారు.

కోటవురట్ల: మాకవరపాలెం మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా గిడుతురు గ్రామానికి చెందిన చినబాబును ప్రభుత్వం నియమిం చింది. కార్య వర్గ సభ్యులుగా అడిగర్ల రాంబాబు, గనిశెట్టి వెంకటరావును ఎంపిక చేశారు, ప్రమాణ స్వీకార తేదీని త్వరలో ప్రకటిస్తామని అధ్యక్షులు రాంబాబు తెలిపారు.



చినబాబు

పెద్దేరు జలాశయానికి రూ.84 కోట్లు మంజూరు

జలాశయం చైర్మన్ జగ్గారావు

ప్రజాశక్తి- మాడుగుల: మండలంలోని రాయిపాలెం వద్ద తెన్నేటి విశ్వనాథం (పెద్దేరు జలాశయం) జలాశయ ఆధునీకరణ పనులకు సంబంధించి 84 కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు పేర్కొన్నారు. శుక్రవారం మాడుగుల స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో కోటి 7 లక్షల పనులు మాత్రమే పెద్దేరు జలాశయానికి పనులు చేసి వదిలేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం 84 కోట్లు నిధులు ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేశారన్నారు. 2018-19 లో ఎంజిఎన్ఆర్జిఎస్ పథకంలో వేసిన రోడ్డు పాత బకాయిలను 300 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. ఇంతటి భారీ మొత్తంలో నిధులు మంజూరు చేయడం ఇదే ప్రథమమని హర్షం వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న జగ్గారావు

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మాట్లాడుతూ, టిడిపి హయాంలో ఈ రిజర్వాయర్లు కట్టడం జరిగిందని, ప్రస్తుతం నిధుల మంజూరు చేసి పనులు పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలాశయం వైస్ చైర్మన్ ఆర్లి గోవింద, క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్, సింహాచలం నాయుడు, పెంటకోట జగన్నాథం మందారపు సన్యాసిరావు, లెక్కల కాశీబాబు వడ్డాది రంజిత్ వర్మ పాల్గొన్నారు.



దూసుకెళ్లిన టిప్పర్

టోల్ ప్లాజాలోకి దూసుకెళ్లిన టిప్పర్

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలో కాగిత టోల్ ప్లాజాలోకి శుక్రవారం సాయంత్రం టిప్పర్ దూసు కెళ్లింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. విశాఖపట్నం నుండి కాకినాడ వెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి టోల్గేట్ కౌంటర్ 1 నుంచి 2 వ కౌంటర్ వద్దకు దూసుకెళ్లి అక్కడ ఆగి ఉన్న వ్యాన్ ఢీ కొట్టి ఆగింది. దీంతో టోల్గేట్ సిబ్బంది భయాందోళన చెందారు. ఈ సమయంలో అక్కడ కార్లు, బైకులు, మనుషులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.



ఎంపికైన క్రీడాకారులు

స్టేట్ బాక్సింగ్ సబ్ జూనియర్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు నింజాస్ అకాడమీ నుండి క్రీడాకారులు ఎంపిక అయ్యారు. ఈనెల 12, 13న వైజాగ్‌లోని రైల్వే గ్రౌండ్ బాక్సింగ్ హాల్ లో జరిగిన పోటీలకు అనకాపల్లి జిల్లా సెక్రటరీ శ్రీనివాసరావు ఎంపిక చేసి పంపిస్తున్నారు. ఈ పోటీలకు టి.జగదీష్, ఎల్.ధీరజ్, జి.రాజేష్, ప్రవీణ్ , మోక్షిత, ప్రమీల, శరణ్య, శార్వాణి పాల్గొంటున్నట్లు సీనియర్ కోచ్ శేఖర్ తెలిపారు. కార్యక్రమంలో శాప్ కోచ్ అబ్బు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకండి

ప్రజాశక్తి-కోటవురట్ల: మండలంలో పిజిఆర్ఎస్ ఫిర్యాదులతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అందుతున్న సామాజిక ఫిర్యాదులను పరిష్కరించుకోవాలని మండల కోఆర్డినేషన్ కమిటీ లో అధికారులు కోరారు. శుక్రవారం తహసిల్దార్ తిరుమల బాబు, ఎంపీడీవో చంద్రశేఖర్, స్థానిక ఎస్సై రమేష్‌లు తహసిల్దార్ కార్యాలయం వద్ద కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా ఫిర్యాదులు పట్ల కోఆర్డినేషన్ కమిటీ రివ్యూ నిర్వహించారు. ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పేదరికం తొలగించడమే పి4 లక్ష్యం

విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: రాష్ట్రంలో పేదరికం తొలగించాలనే లక్ష్యంతో పి4 పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. పి4, స్వర్ణాంధ్ర విజన్ 2047పై ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం శుక్రవారం విశాఖ కలక్టరేట్‌లో నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిదులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ, జిల్లాలో 73 వేలా 452 బంగారు కుటుంబాలను గుర్తించామని, వారందరినీ మార్గదర్శిలకు అధికార యంత్రాంగం మాపింగ్ చేస్తోందని తెలిపారు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన 20 శాతం కుటుంబాలను ఆర్థికంగా, విద్యాపరంగా, వ్యక్తిగతంగా స్థిరపడిన వారు దత్తత తీసుకొనే విధంగా చేస్తామన్నారు. బంగారు కుటుంబాల ఎంపిక కోసం ఇంకా సర్వే జరుగుతోందని, అధికార యంత్రాంగం యాప్ ద్వారా విశ్లేషణ చేస్తుందని, 4 స్టెప్ ప్రక్రియ ద్వారా బంగారు కుటుంబాలను గుర్తిస్తున్నామని వివరించారు. దాదాపు 12 వేల మంది సంపన్నులను, పారిశ్రామికవేత్తలను,



మాట్లాడుతున్న మంత్రి డోలా

విద్యావేత్తలను మార్గదర్శులుగా గుర్తించామన్నారు. ఈ మేరకు వారితో సంప్రదింపులు జరుపుతున్నామని వెబ్ సైట్ ద్వారా కూడా తెలియజేస్తున్నామని అవసరమైతే తాను, ప్రజాప్రతినిధులు అందరూ వారితో చర్చిస్తామని, ఈ ప్రక్రియ అంతా ఆగస్టు 15వ తేదీ లోగా పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో విశాఖ ఎంపీ శ్రీభరత్, ప్రభుత్వ విప్‌లు వి. చిరంజీవిరావు, పివిజిఆర్ నాయుడు, మేయర్ పీలా శ్రీనివాస రావు, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్, విష్ణుకుమార్ రాజు, రామకృష్ణబాబు, కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ పాల్గొన్నారు.



తాతారావును సత్కరిస్తున్న నాయకులు

డిసిసిబి చైర్మన్ తాతారావుకు సత్కారం

ప్రజాశక్తి -నక్కపల్లి: ఎస్ రాయవరం మండలం అడ్డ రోడ్డులో కళ్యాణ మండపంలో శుక్రవారం డిసిసిబి చైర్మన్ కోన తాతారావును పలువురు నాయకులు ఘనంగా సత్కరించారు. రుణాలు పంపిణీ కార్యక్రమానికి కోనతారావు హాజరయ్యారు. ఈ మేరకు ఇటీవల పిఎసిఎస్ లకు నూతనంగా నియమితులైన పర్సన్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు తాతారావును మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, జనసేన నాయకులు గోవిందరావు, పాము గణేష్, ఎలమంచిలి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పశువులకు టీకాలు

ప్రజాశక్తి-మాడుగుల: మండలంలోని పలు గ్రామాలలో పశువులకు లంపీ స్కిన్ వ్యాధి నిరోధక టీకాలను ఈ నెల 25 వ తేదీ వరకు వేయనున్నట్లు మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు చిట్టి నాయుడు తెలిపారు. శుక్రవారం మాడుగులలో జరుగుతున్న టీకా కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. 195 పశువులకు లంపీ స్కిన్ వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు తెలిపారు. మాడుగుల ఏరియా పశు వైద్య శాల పరిధిలోని చీడికాడ మండలానికి 6200 డోసులు, మాడుగుల మండలానికి 7200 డోసులు పంపిణీకి సిద్దంగా వున్నట్లు తెలియజేశారు. పాడి రైతులందరు తమ గ్రామాలలోని రైతు సేవా కేంద్రంలో ఉండే పశు వైద్య సహాయకుని సంప్రదించి 4 నెలల వయసు దాటిన పశువులన్నింటికి ఈ టీకాలు వేయించుకోవాలని తెలియజేసారు.



తనిఖీ చేస్తున్న పోలీసులు

దుకాణాలను తనిఖీ చేసిన పోలీసులు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని ఏటిగైరంపేట, రావణాపల్లి గ్రామాల్లో శుక్రవారం నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ, గొలుగొండ ఎస్సై పీ.రామారావు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల రహస్య నిల్వలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ దుకాణాల్లో గుర్తించిన నిషేదిత గుట్కా పదార్థాలు స్వాదీనం చేసుకొని కేసులు నమోదు చేశారు.

పది బోర్లు మంజూరు

ప్రజాశక్తి-పద్మనాభం: మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ సుంకర గిరిబాబు కోటా నిధులు రూ.15 లక్షలతో పది బోర్లు మంజూరయ్యాయని ఎంపిపి కె రాంబాబు. తెలిపారు. ఆయా బోర్లను పదిగ్రామాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పద్మనాభం పంచాయతీలో ఏర్పాటు చేసిన బోరుబావిని ప్రారంభించారు.

విధుల్లోకి 36 మంది సచివాలయ ఉద్యోగులు

ప్రజాశక్తి-చీడికాడ: ఇటీవల సచివాలయ ఉద్యోగులకు జరిగిన సాధారణ బదిలీల్లో మండలంలోని వివిధ సచివాలయల నుండి 50 మంది సచివాలయ సిబ్బంది బదిలీ కాగా ఇప్పటివరకు 36 మంది విధుల్లో చేరారని ఎంపీడీవో వి.హేమ సుందరరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, చీడికాడ మండలం నుండి డిజిటల్ అసిస్టెంట్లు 10, మహిళా పోలీసులు 6, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు 7, సర్వే అసిస్టెంట్లు 12, మత్స్య శాఖ సహాయకులు 3, ఉద్యానవన సహాయకులు 3, వ్యవసాయ సహాయకులు 9, మంది బదిలీ అయ్యారన్నారు. వారి స్థానాల్లో బదిలీ అయిన సిబ్బంది ఇప్పటివరకు సర్వేయర్లు 11, డిజిటల్ అసిస్టెంట్లు 8, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు 6, మత్స్యశాఖ సహాయకులు 2, వ్యవసాయ సహాయకులు 6, వీఆర్వో, మహిళా పోలీసులు, పశు వర్ధక శాఖ సహాయకులు విధుల్లో చేరారన్నారు. ఇంకా 14 మంది విధుల్లో చేరాల్సి ఉందని తెలిపారు.



విధుల్లో చేరుతున్న సిబ్బంది

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని జోగంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నాగభూషణం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు వి.సరోజినీతో పాటు ఇతర ఉపాధ్యాయులను సన్మానించారు. అదే సమయంలో కొత్తగా బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులను ఆత్మీయంగా స్వాగతించి సన్మానించారు.



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చేతిబోర్ల మరమ్మతు పనులు

ప్రజాశక్తి-గొలుగొండ: గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్.పురంలో మరమ్మత్తులకు గురైన చేతిబోర్లను బాగు చేస్తున్నారు. ఈఓపీఆర్డీ కే.శ్రీనివాసరావు, సర్పంచ్ లోచల సుజాత ఆధ్వర్యంలో ఈ పనులు జరిగాయి. ప్రజలు మంచి నీటికి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో పాడైన బోర్లకు మరమ్మత్తులు చేపడు తున్నామని సర్పంచ్ అన్నారు.



మరమ్మతు చేపడుతున్న సిబ్బంది

ప్రజాశక్తి కావలెను
ప్రతి అక్షరం - ప్రజాపక్షం
ప్రతిష్ఠాత్మక దినపత్రిక ప్రజాశక్తికి ఈ కింది కేంద్రాల్లో విలేకర్లు కావాలి.
అభ్యర్థులకు తెలుగులో రాయగల రచనా సామర్థ్యం, రాయాలనే ఆసక్తి, సామాజిక స్పృహ ఉండాలి

విశాఖపట్నం జిల్లా
సింహాచలం
కూర్మన్నపాలెం
సింధియా
సిరిపురం
మద్దిలపాలెం
కంచరపాలెం

అనకాపల్లి జిల్లా
మాకవరపాలెం
యలమంచిలి రూరల్
ఎస్.రాయవరం

ఉద్యోగ అవకాశాలు
అనకాపల్లి జిల్లా కేంద్రం విలేకరి
ఎడివిటి గాజువాక జోన్ ఇన్‌ఛార్జి
జాబ్‌వర్క్ ఎగ్జిక్యూటివ్
అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత
ఇంటర్వ్యూ : తేది : 18-07-2025 శుక్రవారం ఉదయం 10 గం॥ల నుండి
అడ్రస్ : ప్రజాశక్తి కార్యాలయం,
ప్లాట్ నెం.3 'జి' బ్లాక్, ఇండస్ట్రియల్ పార్క్, వడ్లపూడి, ఆటోనగర్, విశాఖపట్నం-46
సెల్ : 9491570765, 9490099125